ఏపీఎన్ఆర్టీఎస్ వారి సహకారంతో స్వస్థలం చేరిన మహిళలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఏపీఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా గణపవరానికి చెందిన కొండేటి సత్యవతి, అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన గొల్లా ఈశ్వరమ్మ ఇరువురు మహిళలు గత కొన్ని సంవత్సరాల నుంచి జీవనోపాధి కోసం కువైట్‌కు వచ్చి ఏజెంట్ చేతిలో మోసపోయి సరైన పని దొరక్క నానా ఇబ్బంది పడుతూ అకామా లేని కారణంగా స్వదేశానికి వెళ్లేందుకు ఏపిఎన్ఆర్టిఎస్ రీజినల్ కోఆర్డినేటర్ (కువైట్) నాయిని మహేశ్వర రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి కువైట్ లోని భారత రాయబార కార్యాలయ అధికారులతో మాట్లాడి ఇద్దరికి సంబంధిత పేపర్ వర్క్ పనులు పూర్తి చేయించి స్వదేశానికి క్షేమంగా పంపినారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు, సత్యవతి, ఈశ్వరమ్మ మాట్లాడుతూ తమకు, అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ఏపీఎన్ఆర్టిఎస్ రీజనల్ కోఆర్డినేటర్ నాయిని మహేశ్వర రెడ్డి, సీఎం వైఎస్ జగన్‌కు కువైట్ లోని భారత రాయబార కార్యాలయ అధికారులకు, వైసీపీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, చేర్మెన్ మేడపాటి వెంకట్, సిఇఓ దినేష్ కుమార్, డైరక్టర్ బిహెచ్ ఇలియాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

నా భార్య ఆచూకీ తెలపండి

విశాలాంధ్ర - కమలాపురం : ఏజెంట్లు మా ఊరికి చెందిన ఈశ్వరయ్య ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన సాదిక్ మౌలాలి నా భార్య మల్లేశ్వరిని నమ్మించి మోసం చేసి సుమారు నాలుగు సంవత్సరాలు పైగా నా భార్యను ఇతర దేశమైన సౌదీకి పంపారు. అక్కడ ప్రాణాలతో ఉందో ఆపదలో ఉందో ఏమో తెలియదు అంటూ నా భార్య ఆచూకీ తెలపండి సార్ అంటూ మండల పరిధిలోని పెద్ద చెప్పలి గ్రామానికి చెందిన ఆమె భర్త పెద్దపుత్త సుబ్బరాయుడు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆనాడు నేను వద్దన్నా ఏజెంట్ వినలేదని వీసా తీసుకున్నందుకు డబ్బు ఖర్చు అయిందని అది ఎవరిస్తారని పై పెట్టి తీసుకెళ్లారన్నారు. వెళ్లిన ఆరు నెలలకు ఈశ్వరయ్య కు నా భార్య ఫోన్ చేసి మాట్లాడించలేదని తర్వాత నాకు ఫోన్ చేసి ఇక్కడ నేను ఉండలేనని చాలా కష్టంగా ఉందని మన ఊరికి త్వరగా రప్పించాలని తాము పడుతున్న కష్టాలను చెప్పి ఏడ్చింది అన్నారు వెంటనే సాదిక్ వద్దకు వెళ్లి అడగగానే వారానికి ఒకసారి ఫోన్లో మాట్లాడిస్తానని చెప్పి ఇంతవరకు మాట్లాడించ లేదన్నారు. ఏడాది తర్వాత ఈశ్వరయ్య అడుగుతే నాకు సంబంధం లేదని ఆయన కుమార్తె వచ్చి కొట్టడంతో అప్పుడే పోలీస్ స్టేషన్కు వచ్చి జరిగిన విషయం తెలియపరచామన్నారు. నెలలోపు వస్తుందని అన్నారు. జిల్లా అధికారి ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా సిఐ కి రాశానని ఆయన ఎస్ఐకి రాయడంతో నేను వెళ్లి అడుగుతే నెలరోజుల్లో వస్తుందని తెలిపారు.మరోసారి ఎస్పీ వద్దకు వెళ్లి డిఎస్పికి రాశానని ఎస్ఐ రాగానే నిన్ను పిలిపిస్తారని చెప్పారని ఇంతవరకు పిలువ లేదన్నారు. ఇప్పటివరకు ఐదు మంది ఎస్ఐలు మారారని కనీసం ఒక్కసారి నా ఏజెంట్‌ని పిలిపించి మాట్లాడలేదన్నారు. నా భార్యను ఏం చేశారో భయంగా ఉందని కన్నీరు మున్నీరయ్యారు. ఇద్దరు కుమారులు సుబ్బరాయుడు సునీల్ మా అమ్మను చూడాలని ఉంది సార్ పిలిపించండి సార్ అని బోరున విలపించారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు ఏజెంట్ల పై చర్యలు తీసుకొని నా భార్యను నాకు అప్పగించమని మాకు న్యాయం చేయమని ఆయన భర్త కోరారు.

సురక్షిత మంచినీరు గ్రామాలకు అందించండి: ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నుండి ప్రజలకు సురక్షిత మంచీనరు కొరకు అప్పటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి బ్రహ్మంసాగర్ నుండి బ్రహ్మంగారి మఠం మండలానికి సురక్షిత మంచినీరు అందించేందుకు రూ.40కోట్లతో గ్రామాల ప్రజలకు సురక్షిత మంచీరు అందించడం జరిగిందని ఎంపీపీ వీరనారాయణ రెడ్డి పేర్కొన్నారు. తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ బ్రహ్మంసాగర్ నుండి సురక్షిత మంచినీరు గ్రామాలలోని ప్రజలకు అందించాలన్నారు. ప్రభుత్వం పేదల మంచినీటికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. అధికారులు తక్షణం నీటిని అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

చౌకబియ్యం స్వాధీనం

ఆటో సీజ్- ఇరువురిపై కేసు నమోదు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల నుండి పులివెందుల, కదిరి ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్న చౌకబియ్యాన్ని (పీడీఎఫ్ రైస్) స్వాధీనం చేసుకొని ఆ ఆటో వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు డ్రైవర్ జి.షేక్‌సలీం, యజమాని చాంద్ బాషలపై కేసు నమోదు చేసినట్లు ఎర్రగుంట్ల అర్బన్ సీఐ మంజునాథరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలు ఎర్రగుంట్ల ప్రాంతంలో సేకరించిన 1020 కిలోల బియ్యాన్ని సోమవారం అక్రమంగా ఆటోలో తరలిస్తుండగా పట్టుబడినట్లు ఆయన తెలిపారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఆటోను కూడా సీజ్ చేసినట్లు ఆయన వివరించారు.

అంగన్‌వాడి భవణానికి భూమిపూజ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని మల్లెపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న లింగల దిన్నె పల్లె గ్రామంలోని అంగన్‌వాడి నూతన భవణానికి ఎంపీపీ వీరనారాయణ రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిధులతో చిన్న పిల్లలకు నూతన అంగన్‌వాడి భవణాన్ని ఏర్పాటుకోసం 13లక్షలతో నిధులు కేటాయించారని అన్నారు. చిన్న పిల్లలకు విద్యా బోధనలు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించే విశయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తుందని అన్నారు. అలాగే అంగన్‌వాడి కేంద్రంలో తప్పకుండా మెనూను పాటిం చాలని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో సొంత అంగన్‌వాడి భవణాలకు శ్రీకారం చుడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్త, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇరువురు అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్టు

రూ.13.5 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలు స్వాధీనం : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : ప్రొద్దుటూరు పట్టణంలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇరువురు అంతర్ రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.13.5 లక్షలు విలువ చేసే 270 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణం నెహ్రూనగర్ కు చెందిన ఇల్లూరి చంద్ర ఓబుళరెడ్డి గత నెల 26, 27 వ తేదీల్లో ఇంట్లో లేని సమయంలో జరిగిన దొంగతనంకు ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారన్నారు. ప్రొద్దుటూరు ఏ.ఎస్.పి ప్రేర్ణాకుమార్ పర్యవేక్షణలో ప్రొద్దుటూరు త్రీ టౌన్ సి.ఐ టి నారాయణ యాదవ్, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ యం యుగంధర్ సిబ్బంది 2 టీములుగా ఏర్పడి దొంగలను పట్టుకునేందుకు స్పెషల్ టీం లు ఏర్పాటు చేశారన్నారు. విచారణలో భాగంగా చుట్టు ప్రక్కల వున్న సీసీ కెమెరాలు పరిశీలించి ఇరువురు వ్యక్తులు పదే పదే ఇల్లూరి చంద్ర ఓబుళరెడ్డి ఇంటి చుట్టూ తిరగడం, వారిలో ఒక వ్యక్తి కుంటుతూ నడవడం గుర్తించారన్నారు. పోలీసులు దర్యాప్తులో భాగంగా కర్నూలు, నంద్యాల, చిత్తూరు, విజయవాడ తదితర ప్రాంతాల్లో నేరాలు చేసి వున్నారని కనిపెట్టి, తద్వారా వారి ఫోటోలు సేకరించారన్నారు. ఈ ఫోటోలలో వున్న వ్యక్తులే ప్రొద్దుటూరులో సీసీ కెమెరాలలో కనపడిన వ్యక్తులు తెలంగాణ రాష్ట్రానికి చెందిన వలపల్లి వెంకటేష్, గుంటూరు జిల్లా తాడికొండకు చెందిన షేక్ మస్తాన్ వలీ అని నిర్ధారించు కున్నామన్నారు. దర్యాప్తులో భాగంగా ఈ ఇరువురు బుధవారం ఉదయం ప్రొద్దుటూరు బస్టాండు వద్ద వుండగా అరెస్టు చేశామని ఎస్పీ వివరించారు. అంతర్ రాష్ట్ర దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ట్రాఫిక్ సి.ఐ ఎం.యుగంధర్, 3వ టౌన్ సి.ఐ నారాయణ యాదవ్, ఎస్.ఐ హెచ్ కృష్ణంరాజు నాయక్ సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డు అందజేశారు.

ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై సుప్రీమ్ కోర్టు తీర్పును పునఃసమీక్షించాలి..

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎర్రముక్కపల్లెలోని కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ఈ.డబ్ల్యు.ఎస్. రిజర్వేషన్లపై ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలని బి.సి. సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాసా కోదండ రామ్ కోరారు. ఈ బి.సి. సంక్షేమ వేదిక కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొజ్జ ఓబయ్య యాదవ్, ఇడెం సురేంద్రల తో కలసి మాట్లాడుతూ "ఆర్థికంగా బలహీన వర్గాలు" అనే పేరుతో 103వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం 10శాతం రిజర్లేషన్లు ఆధిపత్య కులాలకు కల్పించడాన్ని సమర్థిస్తూ సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పు బహుజన సామాజిక వర్గాలకు నష్టకరమైనది. కనుక ఆ తీర్పును మరింత విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ద్వారా పునస్సమీక్ష చేయాలని కోరుతోన్నామని అన్నారు. ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనంలో ముగ్గురు న్యాయమూర్తులు మాత్రమే తమ తమ విడి విడి తీర్పుల ద్వారా ఆధిపత్య కులాలకు మాత్రమే ప్రయోజనకరమైన ఈ.డబ్ల్యు.ఎస్. రిజర్వేషన్ల చట్టాన్ని మెజారిటీ తీర్పుగా ఆమోదించారు. సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి యు.యు. లలిత్‌తో సహా మరో న్యాయమూర్తి రవీంద్రభట్ ఆ చట్టం భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను ఉల్లంఘించేదిగా ఉన్నదనీ, అది రాజ్యాంగ విరుద్ధం అనీ, అహేతుకంగా ఉన్నదనీ, అందుచేత అది చెల్లదనీ తమ తీర్పులో స్పష్టం చేశారు. మెజారిటీ న్యాయమూర్తుల తీర్పు గతంలో ఇంద్రసహానీ కేసులో సుప్రీమ్ కోర్టు 9 మంది న్యాయమూర్తులతో కూడిన అత్యున్నత రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పునకు కూడా భిన్నంగా వున్నది. ఇంద్రసహాని కేసులో ఆర్థికంగా వెనుకబాటు తనం మాత్రమే ప్రాతిపదికగా రిజర్వేషన్లు కల్పించరాదని స్పష్టం చేసింది. 1986లో మురళీధర్ రావు కమిషన్ సిఫారస్సు మేరకు అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ హయాంలో బీసీ లకు 44శాతం రిజర్వేషన్ కల్పించింది, కానీ హైకోర్టు 50శాతం సీలింగ్ దాటుతోంది అనే వంకతో దాని అమలును నిలిపివేసింది. 50శాతం సీలింగ్ సమస్య నేడు లేదు కాబట్టి నేడు మరలా మురళీధర్ రావు కమిషన్ సిఫార్స్ ల అమలు కొరకు బీసీలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి

జీవో నెంబరు 163ను కార్మికులందరికీ వర్తింపచేయాలి

భూ నిర్వాసితులకు న్యాయం జరగాలి: టీడీపీ నేతలు లింగారెడ్డి, భూపేష్‌రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో (ఆర్టీపీపీ) గత 15ఏళ్లుగా కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని భేషరతుగా రెగ్యులర్ చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు బుధవారం పరిశ్రమ చీఫ్ ఇంజనీర్ మురళీకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరు ఏపీపీ డీసీఎల్ లో పనిచేస్తున్న 39 మంది కాంట్రాక్టు కార్మికులను జీవో నెంబరు 163ను అమలు పరుస్తూ పదోన్నతి కల్పించి ఆర్టీపీపీకి బదిలీ చేయడం దారుణమన్నారు. ఆ 39 మందిని జూనియర్ అసిస్టెంట్లుగా, జేపీఏలుగా అవకాశం ఇవ్వడం బాధాకరమన్నారు. ఇక్కడి కార్మికులకు కూడా జీవో నెంబరు 163ను అమలు పరచి వారికి కూడా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. గత 15ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తూ దుర్భర జీవితం గడుపుతున్న ఇక్కడి కార్మికులకు జీవో నెంబరు 163ను అమలు పరచకపోవడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. ఏపీజెన్‌కోలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ ఈ జీవోను భేషరతుగా అమలు పరచాలని డిమాండ్ చేశారు. అలాగే పరిశ్రమ నిర్మాణానికి భూములు అప్పగించిన నిర్వాసితులకు కూడా 163 జీవోను అమలు పరచి న్యాయం చేయాలని లేనిపక్షంలో కార్మికులకు అండగా నిలబడి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు అన్యాయం చేసిన పక్షంలో చరిత్రలో మిగిలిపోతారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, టీఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు మాలేపాడు మోహన్‌రెడ్డి, తెలుగునాడు యూనియన్ నాయకులు వీరారెడ్డి, పులిసుధాకర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మనోహర్, రవిశంకర్‌రెడ్డి, బాబు, తిరుపాల్, కాంట్రాక్టు కార్మికులు పొన్నా చంద్ర, పొన్నా శివశంకర్, రాంప్రసాద్, కుమార్‌రాజు, రంగ, శ్రీనివాసులు, వెంకటకృష్ణయ్య, మునిరాజా, మధు, రాయల్, రమేష్, పొన్నా చందన, సురేష్‌రెడ్డి, వీరేంద్రరెడ్డి, దేసేపల్లి ఉత్తమారెడ్డి, సుబ్బరాయుడు, నరసింహులు, దేశాయిరెడ్డి, రఫీ, దాదాపీర్, మాబాష తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో బీమా పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లె ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాం క్ (నాబార్డు) సౌజన్యంతో దప్పేపల్లి ఖాతాదారులకు సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి బీమా యోజన, జీవన జ్యోతి వంటి బీమా పథ కాలను ఖాతాదా రులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. గ్రామీణ బ్యాంకులో ఖాతాదారులు డిజిటల్ బ్యాంకింగ్ లావాదేవీలు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, వెం కట్రమణ, సాయిరెడ్డి పాల్గొన్నారు.

బ్లడ్ గ్రూపింగ్ టెస్ట్ క్యాంపు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : రైట్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కృష శారద డిగ్రీ కళాశాలలో బ్లడ్ గ్రూప్ టెస్టింగ్ క్యాంప్ ని ఏర్పాటు చేశారు.దాదాపుగా 150 మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు చేయించారు. రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి అంటూ నినాదంతో ముందుకు వచ్చిన రైట్ హ్యాండ్ ఆర్గనైజేషన్, పోరుమామిళ్ల పరిసర ప్రాంతాలలోని నాలుగు మండలాల పరిధిలో అత్యవసరంగా బ్లడ్ ఎవరికి అవసరం వచ్చినా, స్పందించి హాస్పిటల్లోని పేషంట్లకి సరైన సమయానికి అందించడం జరుగుతుంన్నారు. ఈ బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమా నికి కృష్ణ శారద కళాశాలల కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ముందుగా బ్లడ్ గ్రూపు టెస్ట్ చేయించుకున్నారు. మేనేజింగ్ డైరెక్టర్ పురం ప్రసాద్ మాట్లాడుతూ బ్లడ్ ను డొనేట్ చేస్తే ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. కార్యక్రమంలో అఖిల్, మణికంఠ పాల్గొన్నారు.

ఉరుసు మహోత్సవాలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వచ్చే డిసెంబర్ నెల 6 వ తేదీ నుండి నుండి 12 వ తేదీ వరకు జరుగనున్న "అమీన్ పీర్ దర్గా" ఉరుసు ఉత్సవా లను కులమతాలకు అతీతంగా మతసామరస్యంతో కలిసికట్టుగా నిర్వహిం చాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంయుక్తంగా పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక అమీన్ పీర్ దర్గా లోని ముషాయిరా హాల్ నందు అమీన్ పీర్ దర్గా ఉత్సవాల నిర్వహణ, ముందస్తు ఏర్పాట్లపై.. అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి జనాబ్ ఆరిఫ్ ఉల్లా హుసేని అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గౌరవ అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, ఎమ్మెల్సీ రామచంద్రయ్య, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జిల్లా ఎస్పీ అన్బు రాజన్, జేసీ సాయి కాంత్ వర్మ,నగర కమిషనర్ సూర్య సాయిప్రవీణ్ చంద్, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా, కడప డిప్యూటీ మేయర్ జమాల్ వల్లి, ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి, డిఎస్పీ శివారెడ్డి, నగర కార్పొరేటర్లు, ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు హాజర య్యారు. ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రఖ్యాత అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ముందస్తు ప్రణాళికతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. అందుకోసం అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) కమిటీ సభ్యులు, జిల్లా యంత్రాంగం అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు.

భిన్నత్వంలో ఏకత్వం కాంగ్రెస్ సిద్ధాంతం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా కార్యాలయంలో బుధవారం యూత్ కాంగ్రెస్‌కు సంబంధించి ఎన్నికల ప్రక్రియ గురించి జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం భిన్నత్వంలో ఏకత్వం అన్నారు. ఎన్నికల ప్రక్రియ గురించి వివరించడానికి జోనల్ రిటర్నింగ్ ఆఫీసర్ గోపాలకృష్ణ వచ్చి, యూత్ కాంగ్రెస్ కు సంబంధించిన ఎన్నికల ప్రక్రియ గురించి నియమావలిని వివరించారు. నవంబర్ 16వ తేదీ వరకు నామినేషన్ గడువు ఉందని, 35 సంవత్సరాల లోపు ఉన్నవారు యూత్ కాంగ్రెస్ లో పోటీ చేయడానికి అర్హులని, ఎస్సీ,ఎస్టీ, మహిళ, బిపిఎల్ వారికి ఎన్నికల డిపాజిట్ రుసుములో మినహాయింపు ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్లోని యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మహిళలు సైతం ఎన్నికల్లో పోటీ చేయాలన్నారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువతి, యువకులకు పెద్దపీట వేస్తుందని, 1960లోనే ఇందిరాగాంధీ యూత్ కాంగ్రెస్ స్థాపించారన్నారు. రాష్ట్రంలో జగన్ తన మేనిఫెస్టోలో యువతకు అనేక వాగ్దానాలు చేశారన్నారు. ప్రత్యేక హోదా సాధించి ఉద్యోగాల విప్లవం తీసుకొస్తామన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ప్రతినెల జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. వీటన్నిటిపై యువత పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2024 లో రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేసుకోవడానికి యువశక్తి నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి, రాష్ట్ర నాయకులు బండి జకరయ్య, నజీర్ అహ్మద్, సత్తార్, వెంకటరమణారెడ్డి,చార్లెస్, విజయ్ కుమార్, ఆరిపుల్లా, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా నేతలు లక్ష్మయ్య, బాబు, శివ, ప్రసాద్ గౌడ్, ఓబులే ష్ , గంగాధర్, సాదికలి, శ్యామలాదేవి, ఎరుకలయ్య, ప్రసాద్, సాంబశివుడు, అరుణ , మల్లిక బేగం, రసూల్ పాల్గొన్నారు.

గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలోని గర్భవతులు పౌష్టి కాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని మండల పీహెచ్‌సీ డాక్టర్ హిమశ్వేత అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధానమంత్రి మాతృత్వయోజన పథకం కింద గర్భవతులందరికీ ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు ఎన్‌హెచ్‌ఎం గైనకాలజిస్టు స్పెషలిస్టు డా.అపూర్వ, డా.సబీన ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా రక్తహీనత, బిపి, షుగర్, బరువు, హిమోగ్లోబిన్ ఎంత ఉంది అనే వైద్య పరీక్షలు నిర్వహించి గర్భవతులకు తగు సూచనలు, సల హాలు ఇచ్చారు.

పైప్‌లైన్ పనులకు భూమిపూజ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గోపవరం పంచాయతీలోని హౌసింగ్ బోర్డు కాలనీలో రూ.20లక్షలతో పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి భూమిపూజ చేశారు. గ్రామ స్వరాజ్యం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు. నియోజిక వర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థను దేశంలో మొదటి సారి ప్రవేశపెట్టింది తమ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి నరసింహారెడ్డి, సర్పంచ్ గద్దెమోసే, ఉపసర్పంచ్ బీరం రాఘవేంద్రారెడ్డి, ఎంపీ టీసీ ఆసం దస్తగిరిరెడ్డి, రవి, వసుంధర, కోఆప్షన్ ఖాదర్‌బాష పాల్గొన్నారు.

కార్తీక వనభోజనం మహోత్సవం గోడ పత్రికలు విడుదల

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండలంలోని కస్తూరి రాజు గారి పల్లి గ్రామ పరిధిలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం ప్రాంగణంలో వాల్మీకి ముదిరాజ్ ఐక్యవేద ఆధ్వర్యంలో ఈ నెల 11న కార్తీక వనభోజన కార్యక్రమా లు నిర్వహిస్తున్నట్లు ముదిరాజ్ సంఘం నాయకులు విజయభాస్కర్ రామచంద్రయ్య తెలిపారు. ముదిరాజ్ సంఘం సభ్యులందరూ 11వ తేదీన దేవలపల్లి ప్రాంతంలో ఊరంతా వనభోజన కార్యక్రమంలో నిర్వహించాలని వారి పిలుపునిచ్చారు. దప్పేపల్లి కొర్లకుంట వాండ్లపల్లి దేవలంపల్లి పాలెం గొల్లపల్లికి సంబంధించిన ముదిరాజ్ సంఘం సభ్యులు ఈ వనభోజన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఎర్రచందనం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: ఎర్ర చందనం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిఐ వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పాలెం గొల్లపల్లి చిన్న పోతనపల్లి మామి రెడ్డి గారి పల్లి గ్రామాలలో పర్యటించి గతంలో అక్రమ రవాణాపై కేసులు నమోదయి జైలుకు వెళ్లి వచ్చిన నిందితులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ శేషాచల అడవులు అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. అడవుల నరికిన అక్రమంగా తరలించిన కఠిన చర్యలు తప్ప ఉన్నారు వేరేచందనం అక్రమాలు పాల్పడ కుండా సరైన మార్గంలో జీవనం సాగించాలని గ్రామస్తులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వినోద్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రాం ప్రసాద్, రవికుమార్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ లో భాగముగా పోరుమామిళ్ళ సచివాల యం1 లో హెల్త్ వెల్నెస్ సెంటర్ నందు డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలోవైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమం లో షుగర్, బీపి, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ, డెంగు, మలేరియా, పెరాలసిస్, గుండెకు సంబంధించిన పరీక్ష లుచేయడం జరిగింది. 14రకాల పరీక్షలు, 67 రకాల మందులు ఈ కాన్సెప్ట్ లో అందుబాటులో వుంటాయని డాక్టర్ నాగలక్ష్మి, మహ్మద్ రఫీ తెలిపారు. కావున పోరుమామిళ్ళ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్స్ నాగలక్ష్మి మహమ్మద్ రఫీలు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వ ర్ స్వామి రంగయ్య, ఏఎన్ఎం చామంతి, శ్రీనాథ్, చెన్నయ్య, ఆశా వర్కర్లు ఆదిలక్ష్మి, వెంకట లక్ష్మమ్మ, రమాదేవి, సత్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: రాయచోటి, వేంపల్లి మార్గంలోని నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోతున్న లబ్ధిదారులకు రాయచోటి పురపాలక సంఘం, వేంపల్లి పట్టణంలో చెల్లించే విధంగా లక్కిరెడ్డిపల్లిలోని హైవే రోడ్డుపై రోడ్డు ఇరువైపులా ఉన్న ఇల్లుకు పట్టణాలలో చెల్లించిన విధంగానే లక్కిరెడ్డి పల్లె వాసులకు కూడా నష్టపరిహారం అందించాలని బాధితులు బుధవారం స్థానిక తాసిల్దార్ లక్ష్మీప్రసన్న కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి టౌన్‌లో గజానికి 40 వేల రూపాయలు, వేంపల్లి టౌన్ లో 30 వేల రూపాయలు ప్రభుత్వం చెల్లించేందుకు పట్టణ ప్రజలకు ప్రభుత్వం హామీ ఇచ్చిందని అదేవిధంగా లక్కిరెడ్డిపల్లి పట్టణ ప్రజలకు కేవలం గజానికి 4970 రూపాయలు ఇస్తామనడం దారుణమన్నారు. దీంతో తహసిల్దార్ నాగప్రసన్న లక్ష్మి స్పందిస్తూ ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామన్నారు ఈ కార్యక్రమంలో డిటి నరసింహులు బాధితు లు కొండయ్య, సి ఎం ప్రక్రుద్దిన్ చాన్ బాషా పాల్గొన్నారు.

కనుల పండువుగా కోటి మహా దీపోత్సవం

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని రామాపురం గ్రామంలో వెలిసిన అతి పురాతనమైన ఆలయంలో ఈ భూమిలో ఎక్కడా లేని విధంగా అత్యంత పురాతన దేవతా విగ్రహా మూర్తులు శ్రీ మహాలక్ష్మీమోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వెలిసిన దేవాలయంలో కోటి మహా దీపోత్సవం అద్భుతంగా నిర్వహించారు ప్రతి రోజు ఒకే వేదిక పై నిత్య కళ్యాణం జరిగే శ్రీ రామాపురం మాహా పుణ్యక్షేత్రంలో కార్తీక మాస కృత్తికా నక్షత్ర శుభ యుక్త రోజైనా బుధవారం సాయంత్రం కోటి మహా దీపోత్సవం కనుల పండుగ నిర్వహించారు. భక్తాదులు అన్నదానం చేశారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
గడప గడపకు మన ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేద బడుగుబలహీన వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అందుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మనసున్న ముఖ్యమంత్రికి ఆశీర్వాదాలు అందించాలని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. బుధవారం నగరంలోని 36 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ ఎస్.కె. సల్మాన్ బాషా, ఇంచార్జ్ ఎస్ కె రఫీ ఆధ్వర్యంలో అగాడి వీధి సచివాలయం-1 పరిధిలోని సాయి పేట, ఆల్మానగర్ లలోని పలు ప్రాంతాలలో పర్యటిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజ లకు వివరించి ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న వారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా పలువురు తమ సమస్యల ను అంజాద్ బాషా దృష్టికి తీసుకు రాగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర 36వ డివిజన్ కార్పొరేటర్ షేక్ సల్మాన్ బాషా, ఇంచార్జ్ ఎస్.కె.రఫీ, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి,ఈ ఈ వేణుగోపాల్, వైకాపా నాయకులు పవర్ అల్తాఫ్ నారపురెడ్డి సుబ్బారెడ్డి, రమణ, నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్‌లు, డైరెక్టర్లు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన భాగవత సప్తాహం

విశాలాఆంధ్ర-లింగాల: లింగాల మండలం వెలిదండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని దేవరకోనలో వెలసిన శ్రీవరదరాజస్వామి ఆలయంలో చేపట్టిన భాగవత సప్తాహం బుధవారం విజయవంతంగా ముగిసింది. చాతుర్మాస దీక్షలు పురస్కరించరుకుని ఈ ఏడాది జులై 10వ తేదీన భాగవత పఠనం ప్రారంభించారు. ఆరునెలల పాటు ఆధ్యాత్మికవేత్తలు అనంతపురం దత్త రాజమునీంద్రస్వామి, కమలపాడు శ్రద్ధానందస్వామిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు. చివరి రోజున హెూమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లోకకల్యాణం కోసం ఇటువంటి భక్తి కార్యక్రమాలు నిర్వహించడం సగటుమనికి ప్రశాంతత చేకూరడంతో పాటు ఆధ్యాత్మిక భావాలు అలవరచుకుంటారని భాగవతులు ఈ సందర్భంగా వెల్లడించారు. అనంతరం నిర్వాహకులకు సన్మానం చేశారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని సింహాద్రిపురం మండల ప్రత్యేక అధికారి వెంకటసుబ్బయ్య, తహశీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీఓ కృష్ణమూర్తిలు తెలిపారు. సింహాద్రి పురంలో చేపట్టిన జగనన్నకాలనీని బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ 40 ఇళ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. ప్రస్తుతం వీటికి పునాదులు తీశారన్నారు. గడువులోపు ఇళ్ల నిర్మా ణాలు పూర్తయ్యేందుకు కృసి చేస్తామని వారు వెల్లడించారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్వడం ద్వారా విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని పీపుల్ కమ్యునిటీ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు కె.చలమయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిలమకూరు ఎస్సీ కాలనీలో గల ఎంపీపీ స్కూలులో విద్యార్థినీ విద్యార్థులకు ఆయన నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చలమయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు క్రమశిక్షణను అలవరచుకోవాలని సూచించారు. కాగా సాయిబాబా ట్రస్ట్ ఆర్థికసాయంతో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుకన్య, స్వర్ణ మహిళా మండలి డైరెక్టర్ వి.మోహన్‌తో పాటు సహదేవుడు పాల్గొన్నారు.

పెన్నాకు కొనసాగుతున్న నీటి విడుదల

విశాలాంధ్ర -మైలవరం : మండల కేంద్రమైన మైలవరం లో ఉన్న తాతిరెడ్డి నరసింహ రెడ్డి జలాశయం నుండి పెన్నా నదికి నీటిని 6వేల క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నట్లు జలాశయం అసిస్టెంట్ ఇంజినీర్ గౌతమ్ రెడ్డి విలేఖరులకు తెలిపారు. కావున నది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి విడుదల ఇంకా పెరిగే అవకాశం ఉందని ప్రజలు గమనించలని అన్నారు.

నేడు కొత్తపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర -మైలవరం : మండల పరిధిలోని సి. కొత్తపల్లి గ్రామంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే డా. సుధీర్ రెడ్డి గడప గడప కు వైకాపా కార్యక్రమంలో పాల్గొంటారని మండల వైకాపా కన్వీనర్ మహేశ్వర రెడ్డి విలేఖరులకు తెలిపారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావచ్చునని అన్నారు. మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేయాలనీ కోరారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలో 16 మద్యం బాటిళ్ల ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలి పారు. తమకు అందిన సమాచారం మేరకు పంచాయతీ పరిధిలోని గరుగువీధికి చెందిన మల్లేల కేశవులు అను మద్యం విక్రేత అక్రమంగా మద్యం విక్రయి స్తుం డగా తమ సిబ్బంది పట్టుకు న్నారన్నారు. అతని వద్ద నుంచి మద్యం బాటిళ్లు స్వాధీ నం చేసుకున్న తర్వాత మద్యం అక్రమంగా విక్రయి స్తున్న ట్లు అంగీకరించడంతో కేశవులను అరెస్టు చేశామన్నారు. ఎస్ఐ తిరుపాల్‌నాయక్ ఆధ్వర్యంలో మద్యం విక్రేతను పట్టుకున్నామని తెలిపారు.

ప్రభుత్వ పనితీరుపై సర్వే
కులాల వారీగా ఓట్లశాతంపై ఆరా
విపక్ష ముఖ్యనేతల వివరాలు సేకరణ



విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో పలు సర్వే సంస్థలు గత కొన్ని రోజులుగా రాష్ట్ర ప్రభుత్వ పని తీరు, ప్రజాప్రతి నిధుల పట్ల ప్రజలలో ఉన్న అభిప్రాయాలను ఆయా సంస్థల సభ్యులు సేకరిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. పురపాలిక పరిధితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం సర్వే కొనసాగుతున్నట్లు సమాచారం. రెండు వారాల క్రితం ఒక సర్వే సంస్థ సెంట్రల్ మీడియా పేరుతో పలువురిని కలిసి అభిప్రాయాలు సేకరించగా ప్రస్తుతం ఐప్యాక్ సంస్థ పేరిట సర్వే కొనసాగడం గమనార్హం. సర్వే ప్రతినిధులు నేరుగా ప్రజలను కలిసి ప్రభుత్వ పనితీరు పట్ల ప్రశ్నలు సంధించి జవాబులు సేకరిస్తున్నారు. వాటిని వారు రికార్డులలో నమోదు చేస్తున్నారు. పనిలో పనిగా ప్రజాప్రతినిధుల తీరుతెన్నులపై కూడా ఆ ప్రతినిధులు ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించడం జరిగినట్లు తెలుస్తోంది. అలాగే విపక్ష టీడీపీకి సంబంధించిన ముఖ్యనేతలు ఎవరైనా ఉన్నారా అంటూ ఆరా తీస్తున్నట్లు తెలిసింది. సర్వే సంస్థ ప్రతినిధులు తమ సర్వేలో ఈ ప్రాంతంలోని రాజకీయ నేతలు వారి బలాలు, కులాల వారీగా సామాజిక ఓటర్ల వివరాలు, గత స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ఏకగ్రీవమైన అభ్యర్థుల వివరాలను కూడా నమోదు చేసుకోవడం గమనార్హం.

ఉక్కు పరిశ్రమలపై మోడీ స్పష్టతనివ్వాలి
11 న ఆర్డీవో కార్యాలయం వద్ద సీపీఐ నిరసన

విశాలాంధ్ర-కడప రూరల్ : విశాఖ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి ఇచ్చిన హామీలపై ప్రధాని మోడీ స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆందోళనల్లో భాగంగా ఈనెల 11 వ తేదీన కడప ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన చేపడుతున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి ఎన్. వెంకటశివ పేర్కొన్నారు. సిపిఐ నగర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 11,12వ తేదీలలో విశాఖలో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ వీరోచిత పోరాటాల ద్వారా సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ నిలిపివేయడం, విభజన హామీ కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, నిధుల కేటాయింపులు తదితర విభజన హామీలపై నిర్దిష్టమైన ప్రకటన చేయాలన్నారు. రాష్ట్ర విభజన హామీలు, హక్కులు,నిధులపై కేంద్రాన్ని ప్రశ్నించకుండా మోడీ ప్రాపకం కోసం జగన్ సర్కార్ పాకులాడుతోందని విమర్శించారు. .11వ తేదీన సిపిఐ నిరసనలను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు పి మల్లికార్జున,వి.భాగ్య లక్ష్మి, నారాయణ,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

చేయూతతో మహిళకు ఒరిగిందేమీలేదు

విశాలాంధ్ర-కడప రూరల్ : స్థానిక హెూచిమిన్ భవన్ నందు జరిగిన విలేఖరుల సమావేశంలో మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బషీరున్నీసా మాట్లాడుతు సచివాలయాలు పేదలు ఉండే కాలనీలో పెట్టకుండా ఒక చోట ఉండే వాళ్ళు మరొక చోట వెళ్ళేటట్లు పెట్టడం, సచివాలయాల్లో ఉన్న సిబ్బంది పది సార్లు తిప్పితే ఆటో ఖర్చులు విపరీతంగా అవ్వడం, వాలంటరీ వ్యవస్థ పేరుకే పని చేతకాని వాళ్లకు వాలంటీర్లుగా పెట్టడం, పథకం కొరకు కావలసిన మెటీరియల్ పెట్టిన మీ అప్లికేషన్ ఆన్‌లైన్‌లో స్వీకరించబడింది అని మెసేజ్లు పంపడం, ఆ తరువాత కరెంటు బిల్లు 120 మరియు 138 యూనిట్లు ఉన్న 300 యూనిట్లు దాటింది అని పనికిమాలిన మాటలు చెప్పి పథకం నిర్వీర్యం చేయడం...తాసిల్దార్, ఆర్ఐ, సంతకాలకు కోసం వెళ్లి నానా అవస్థలు పడి కరెంట్ ఆఫీస్ చుట్టూ తిరిగి కరెంటు బిల్లులు తీసుకొస్తే, ఆధార్ పెడితే ఆధార్ హిస్టరీ తీసుకురండి అని ఒక వారం పనీపాటా లేకుండా తిరిగితే అక్క చెల్లెళ్లకు జగనన్న ఇచ్చే కానుక మీకు వర్తించదనిని, నాయనా జగనన్న నీవు ఏమి పథకాలు ఇవ్వవద్దు, నిరుపేదల శ్రమను వృధా చేసి హేళన చేయొద్దని, మీ అధికారులకు చెప్పు లేకుంటే ఆడవాళ్ళ అసహనాన్ని చూడవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, మహిళా సమాఖ్య నాయకురాలు పాల్గొన్నారు.

ఉర్దూకు పూర్వ వైభవం తేవాలి

విశాలాంధ్ర - చెన్నూరు : ఉర్దూ భాషకు పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేయాలని మండల కో ఆప్షన్ నెంబర్ వారీష్ అన్నారు. బుధవారం ప్రపంచ ఉర్దూ దినోత్సవం సందర్భంగా చెన్నూరు చక్కెర చెట్టు వద్ద ఉన్న ఉర్దూ పాఠశాలలో ప్రపంచ ఉర్దూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిష్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఉర్దూ భాష ప్రాముఖ్యతను కాపాడేందుకు ఎంతో ప్రయత్నం చేస్తున్నారని, ఉర్దూ భాషను రెండవ అధికారిక భాషగా ప్రకటించడం ఆయనకే చెల్లిందన్నారు. స్వాతంత్రం రాక మునుపు, తరువాత ఉర్దూ భాషకు ఎంతో ప్రాధాన్యత ఉండేదని, రాను రాను ఆ భాషకు పూర్వ వైభవం తగ్గిందని ఆయన అన్నారు. "సారే జహాసే అచ్చా" ఉర్దూ జాతీయ గీతాన్ని రచించిన డాక్టర్ అల్లా మహమ్మద్ ఇక్బాల్ జన్మదినమైన నవంబర్ 9న ప్రపంచ ప్రపంచ ఉర్దూ భాష దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు, డాక్టర్ అల్లా మహమ్మద్ ఇక్బాల్, ప్రముఖ ఉర్దూ రచయితనే ఉర్దూ రచయితనే కాకుండా ఆయనలో మహా కవి దాగి ఉన్నారని, ఉర్దూ భాషకు ఎంతో ఎంతో ప్రాముఖ్యతను సంపాదించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హస్రత్, రఫీక్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

సాగులో అధికారుల సూచనలు ముఖ్యం

విశాలాంధ్ర-ముద్దనూరు : మండలంలోని రాజులగురువాయపల్లె గ్రామంలోఓ రబీలో సాగుచేసిన శనగ, మినుము పంటలను వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ శనగ పంటలో పచ్చ పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పచ్చపురుగు నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మినుము పంటలో మొజాయిస్ వైరస్ సోకిన మొక్కలను పీకేసి కాల్చాలన్నారు. వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకొని పంటల సాగు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు శివరామిరెడ్డి పాల్గొన్నారు.

అల్లాడుపల్లెలో ఆకట్టుకున్న కోలాటం

విశాలాంధ్ర- చాపాడు : అల్లాడుపల్లి శ్రీ వీరభద్రస్వామి దేవస్థాన సన్నిధిలో రెండవ కార్తిక సోమవారం ఏర్పాటు చేసిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. పెద్ద ఎత్తున అన్న దానం చేపట్టారు. రామచంద్ర గురువు ఆధ్వర్యంలో కోలాటం ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి, సర్పంచు కిషోర్‌కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: ఈనెల 14వ తేదీన బాలల దినోత్సవం పురస్కరించుకుని 20వ తేదీ వరకు ఏర్పాటు చేయనున్న గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని లైబ్రేరియన్ వరలక్ష్మి తెలిపారు. ఆమె మాట్లాడుతూ తొలి రోజు చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తామన్నారు. అనంతరం 15న పుస్తక ప్రదర్శన,16న గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకునుట, 17న కవి సమ్మేళనాలు, 18న విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనంపై పోటీలు, 19వ తేదీన భారత్ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీకి నివాళులు అర్పించి అనంతరం దిశా చట్టం, మహిళా సాధికారత తదితర అంశాలపై చర్చ ఉంటుందన్నారు. ఇక 20 వతేదీన ముగింపు సమావేశం ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులను ప్రదాన చేస్తామన్నారు. కార్యక్రమాలను జయప్రదం చేయాలని వరలక్ష్మి విజ్ఞప్తిచేశారు.

మార్కెట్ బయటే వ్యాపార విక్రయాలు: చైర్మన్ డాక్టర్ వరప్రసాద్

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణ పరిధిలోని కూరగాయల మార్కెట్ బయట వ్యాపారాలు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ వ్యాపారులకు సూచించారు. స్థానిక కూరగాయల మార్కెట్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపారులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్కెట్‌లో ఆధునీకరణ పనులు చేపట్టే నిమిత్తం అక్కడ దుకాణాలు అడ్డుగా ఉండటంతో తప్పని పరిస్థితులలో తాము ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రస్తుతానికి మార్కెట్ బయట తాత్కాలికంగా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని, ఆధునీకరణ పూర్తయిన తర్వాత మార్కెట్‌లో వ్యాపారాలకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఆయన వెంట కమిషనరు నరసింహారెడ్డి, మున్సిపల్ డీఈ గురప్ప, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, టౌన్‌ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్‌లు ఉన్నారు.

ప్రభుత్వంపై బురదజల్లుతున్న టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు రాష్ట్రంలో జరిగే ప్రతి చిన్న విషయాన్ని ప్రభుత్వానికి అంట కట్టి బురదగలుగు తున్నారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ అన్నారు. తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడైనా వ్యక్తిగత కక్షలతో కొట్టుకున్న భూ వివాదాలు జరిగిన అవన్నీ ప్రభు త్వంపై నెట్టేసి రాద్ధాంతం చేయడం ప్రతిపక్షాలకు అలవాటుగా మారిపోయిం దన్నారు. ఇవన్నీ ప్రభుత్వమే చేస్తున్నట్లుగా వారు మాట్లాడడం సరికాదు అన్నారు. సాక్షాత్తు టిడిపి ఎమ్మెల్యేలే ప్రజలపై దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. తాసిల్దార్ వనజాక్షిని అప్పుడు టిడిపి ఎమ్మెల్యేగా ఉన్న చింతమనేని ప్రభాకర్ జుట్టు పట్టుకొని ఈడ్చిన ఘటనను రాష్ట్ర ప్రజలు ఎవరూ మర్చిపోరు అన్నారు. అవన్నీ మర్చిపోయి ప్రభుత్వం పై బురదలడం సరికాదని ఇప్పటికైనా ప్రతిపక్షాలు మైండ్ సెట్ మారాలని తెలిపారు.

దళిత మహిళలకు భూములు ఇవ్వాలి

విశాలాంధ్ర-ముద్దనూరు : జిల్లాలో అర్హులైన దళిత మహిళలకు ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ ద్వారా మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ కోరారు. మండలంలోని కొర్రపాడు గ్రామాన్ని మంగళవారం ఆయన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ జిల్లాలోని మండలాల వారీగా ఆయా గ్రామాల్లో ప్రభుత్వ భూమి ఎంత ఉందో తక్షణమే అధికారులు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ భూములను అగ్రవర్ణాల భూస్వాములు ప్రభుత్వ అనుమతి లేకుండా దౌర్జన్యంగా సాగు చేస్తున్నారన్నారని ఆరోపించారు. అలాంటి భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని, భూమిలేని నిరుపేద దళిత మహిళలకు పంపిణీ చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో దళితులకు శ్మశానం కోసం ఒక ఎకరా భూమిని కేటాయించాలన్నారు. ప్రభుత్వ భూములు లేనిపక్షంలో కొనుగోలు చేసి శ్మశాన స్థలాలను కేటాయించాలన్నారు. అసైన్డ్ భూములలో అగ్రవర్ణాలు దౌర్జన్యంగా భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

పెరిగిన ఉల్లి ధరలు

విశాలాంధ్ర-చాపాడు : మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉల్లిపంట వేల ఎకరాల్లో సాగైంది. ప్రస్తుతం పంట చేతికి అందే సమయంలో వరుస వర్షాలతోఓ పంట పూర్తిగా దెబ్బతింది. నూర్పిడి చేసిన ఉల్లి పంట వర్షానికి తడుస్తూ ఉండడంతో పంట రంగు మారి ధరలు అమాంతంగా తగ్గాయి. మైదుకూరు నియోజకవర్గంలో దువ్వూరు, మైదుకూరు మండలాల్లో 5వేల ఎకరాలలో ఉల్లి పంటను రైతులు సాగు చేశారు. చాపాడు, మఠం, ఖాజీపేట మండలాల్లో 200 ఎకరాల్లో ఉల్లి పంటను రైతులు సాగు చేశారు. ప్రస్తుతం పంట పూర్తిగా నూర్పిడైంది. వంద కిలోల ఉల్లి ధర గత వారం వరకు రూ.700 ఉండేది. ప్రస్తుతం రూ.1800 పెరిగింది. రైతులు నూర్పిడి చేసిన సమయంలో అడిగే నాథుడే కరువయ్యాడు. నూర్పిడి చేసి రంగు మారిన ఉల్లిని కొనుగోలు చేయాలని వ్యాపారస్తులను వేడుకున్నా వారు పొలాల వైపు కూడా చూడలేదు. దీంతో రైతులు పంటను అవకాశం ఉన్నంతలో అమ్మకాలు చేసి నష్టపోయారు. నూర్పిడి చివరి దశలో ఉండగా ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. దువ్వూరు మండలంలో నాగాయపల్లి, చల్లబసాయిపల్లి, బాలాయపల్లి, మదిరేపల్లి, గుడిపాడు, రామాపురం, మైదుకూరు మండలంలో శ్రీనగరం, కేశలింగాయపల్లి, బండివారిపల్లి, చిన్నయ్యగారిపల్లి, వనిపెంట గ్రామాల పరిధిలో ఉల్లి పంటను రైతులు సాగు చేశారు.

పాడి పశువుల కొనుగోలుకు రుణాలు

విశాలాంధ్ర-వేముల: పాడిపరిశ్రమపై ఆసక్తి చూపే మహిళలకు పాడి పశువుల కొనుగోలు కోసం రుణాలు మంజూరు చేస్తామని వైకేపీ ఏపీఎమ్ ఆంజనేయులు పేర్కొన్నారు. వేముల మండలం నల్లచెరువుపల్లి గ్రామంలో పాలవెల్లువ కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సమాఖ్య కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పాడి రైతు 30 శాంపిల్ పాలను అందిస్తే తద్వారా పాడి రైతులతో సమాఖ్య ఏర్పాటు చేయడం ద్వారా రైతులు యజమానులుగా ఏర్పడి శాశ్వత సంస్థలుగా ఏర్పడుతాయన్నారు. శాంపిల్ పాల వల్ల వచ్చే ఆదాయాన్ని మహిళా పాడి రైతుల సంక్షేమం కోసం ఉపయోగించుకోవచ్చున్నారు. కార్యక్రమంలో సీసీ రామలింగయ్య, సమాఖ్య అసిస్టెంటు జయరాజు,ప్రమోటర్లు, పాడి రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే సీఎం ధ్యేయం

విశాలాంధ్ర-చక్రాయపేట : ప్రజా సమస్యల పరిష్కారమే సీఎం వైఎస్ జగన్ ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని రెడ్డివారిపల్లెలో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు రాగా ఆయన వాటిని వీలైంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన భవనాలను ప్రారంభించిన ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన 4వ సచివాలయ భవనం, విలేజ్ క్లినిక్, రైతుభరోసా కేంద్రం, హార్టికల్చర్ భవనాలను బుధవాకం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే మహిళా డిగ్రీ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీని కూడ ఆయన ప్రారంభించారు. ఆయన వెంట ఓఎస్డీ అనిల్ కుమార్‌రెడ్డి, వైసీపీ నాయరకులు ఉన్నారు.

వంతెన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జమ్మలమడుగు శాసనసభ్యులు డాక్టర్ మోలలె సుధీర్ రెడ్డి బుధవారం జమ్మలమడుగు నుంచి ముద్దనూరు వైపే వెళ్లే రహదారిలో ఉన్న వంతెన పిల్లర్ల నిర్మాణ పనులు పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా మళ్లీ మైలవరం జలాశయం నుంచి పెన్నానదికి నీరు వదిలే పరిస్థితిలు వస్తున్నాయని, కావున త్వరితగతిన బ్రిడ్జి పిల్లర్లను నిర్మించి బ్రిడ్జిపై ప్రజలు మరియు వాహన దారులు బ్రిడ్జిపై ప్రయాణించేందుకు అవకాశం కల్పిం చాలని తెలిపారు. అంతేకా కాకుండా సంవత్సరకాలం నుంచి బ్రిడ్జి పిల్లర్లు తెగిపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని వెంటనే బ్రిడ్జి పనులు పూర్తిచేసి బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తెలిపారు. బ్రిడ్జి వద్ద కాంట్రాక్టర్లు నిర్వహిస్తున్న బ్రిడ్జి పిల్లర్ల నిర్మాణాలను వైసీపీ నాయకులు, కార్యకర్తలతో వెళ్లి పరిశీలిం చారు.

నేడు సి.పి.బ్రౌన్ 224వ జయంత్యుత్సవం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ 224 జయంత్యుత్సవాన్ని నవంబర్ 10 గురువారం ఉదయం 10.30 గంటలకు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నిర్వహించనున్నామని బాధ్యులు డా. మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా, పుస్తకావిష్కర్తగా వైవీయు విసి ఆచార్య మునగల సూర్యకళావతి, సభాధ్యక్షులుగా ప్రముఖ కథా రచయిత, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహామండలి సభ్యులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని, విశిష్ట అతిథిగా వైవీయు కులసచివులు ఆచార్య దుర్భాక విజయ రాఘవ ప్రసాద్, ప్రధాన వక్తగా శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ విశ్రాంత ఆచార్యులు ఆచార్య మేడిపల్లి రవికుమార్, ఆత్మీయ అతిథులుగా అసిస్టెంట్ కమిషనర్ మోరంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్రోపన్యాసకులు (రాజంపేట) డా. ఐ.ఎల్.ఎన్.చంద్రశేఖర రావు, గౌరవ అతిథులుగా మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు (బద్వేలు), పుట్టపర్తి సాహిత్య పీఠం కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం (ప్రొద్దుటూరు) పాల్గొంటారన్నారు.

వైసీపీ కాపు మంత్రులు దద్దమ్మలు: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగన్మోహన్ రెడ్డికి భజన చేస్తూ కాపులకు అన్యాయం చేస్తున్న మంత్రులు వట్టి దద్దమ్మలని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరి ప్రసాద్, జిల్లా కాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గోపిశెట్టి నాగరాజులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నగరంలోని హరిటవర్స్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మూడు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఈ డబ్ల్యూఎస్‌పై ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబులను తిట్టడం మానుకొని రిజర్వేషన్లు అమలుపరిచే విధంగా జగన్ పై ఒత్తిడి తీసుకొచ్చి కాపులపై మీకున్న చిత్తశుద్ధిని నిరూపించు కోవాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్ర బాబు నాయుడు ఈ బీసీ కింద 5శాతం కాపుల రిజర్వేషన్ కోసం ఆనాడు జీవోను తీసుకొచ్చి కేంద్రానికి పంపారని అయితే ఎలక్షన్ కోడ్ రావడంతో నిలిచిపోయిం దని అన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ జీఓను అమలుపరచ కుండా కాపుల ఓట్లు దండుకుని మోసం చేశారనీ విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం మోహన్, సత్య సాయి బాబా, చిట్టెం రామచంద్రయ్య, సుబ్బరామయ్య, సుబ్బరాయుడు, రాఘవ పాల్గొన్నారు.

బేస్‌బాల్ పోటీలలో 2వ స్థానం

విశలాంధ్ర-ప్రొద్దుటూరు: సబ్ జూనియర్ బేస్‌బాల్ ఛాంపీయన్‌షిప్ జాతీయ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు రెండవ స్థానం కైవసం చేసుకున్నట్లు ఏపీ టీమ్ కోచ్ ఐడియల్ హైస్కూల్ పీఈటీ మహబుబ్ బాష తెలిపారు. 29వ సబ్ జూనియర్ బేస్‌బాల్ ఛాంపీయన్‌షిప్ జాతీయ పోటీలు నవంబర్ 4వ తేది నుండి 8వ తేది వరకు పంజాబ్ రాష్ట్రంలోని లుధియాన జిల్లా సమురాలలో జరిగిన పోటీలలో పంజాబ్ జట్టు మొదటి స్థానం కైవసం చేసుకోగా, ఆంధ్రప్రదేశ్ జట్టు రెండవస్థానం కైవసం చేసుకున్నదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జట్టు రెండవ స్థానం సాధించడంలో ఏపీ టీం కోచ్ మహబుబ్ బాషను రాష్ట్ర బేస్‌బాల్ సంఘం సీఈఓ మాధవరావు, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ మల్లికార్జునరెడ్డిలు, జాయింట్ సెక్రటరీ సీపీ సుబ్బయ్యలు అభినందించారు. తనకు అభినందనలు తెలియజేసిన పెద్దలకు కోచ్ మహబుబ్ బాష కృతజ్ఞతలు తెలిపారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మేడా

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల సర్వసభ్య సమావేశానికి రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జునరెడ్డి హాజరయ్యారు. ఎంపీపీ మూడే రాజమ్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలల వ్యవధి కాలంలో ఝరికోన ప్రాజెక్టు సాగునీటి కాల్వలు,రోళ్లమడుగు మంచినీటి పథకం, పింఛా ప్రాజెక్ట్ అన్నమయ్య ప్రాజెక్ట్ లకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా రాజంపేటలో శిలాఫలకం చేయిస్తానని త్వరితగతిన ప్రాజెక్టులు మంచినీటి పథకం పనులు పూర్తిచేసి రైతాంగాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ ప్రసాద్ ను గట్టిగా హెచ్చరించారు. అధికారులు గ్రామ సచివాలయాలతో వెళ్ళేముందు ప్రజా ప్రతినిధులకు ప్రజా ప్రతినిధులకు తెలియజేసి ప్రజలకు అవగాహన కలగజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఇస్మాయిల్, తహసీల్దార్ మెహబూబ్ చాంద్, ఎంపీడీవో రామచంద్ర, ఈవోపీఆర్డీ రామచంద్రారెడ్డి, మండల విద్యాశాఖాధికారి వెంకటేష్ నాయక్,కో-ఆప్షన్ మెంబర్ సలీంబాషా, తిరుమలరెడ్డి శివారెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాసులు, సరోజా ఎంపీటీసీలు నసిమాబాను, అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలలో మదనపల్లె విద్యార్థి ప్రతిభ

గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్న ఆర్.జగదీశ్వర్

విశాలాంధ్ర - మదనపల్లె : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఆర్.జగదీశ్వర్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. దీనిని పురస్కరించుకొని బుధవారం ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శ్రీసాయి స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు ఎం.విజయ్ కుమార్,జగదీశ్వర్ తండ్రి నాగరాజులు మాట్లాడారు. ఈనెల 2వ తేది నుండి 6వ తేదీ వరకు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలో జగదీశ్వర్ పాల్గొన్నారు. మదనపల్లె నుండి నలుగురు విద్యార్థులు పాల్గొన్నగా జగదీశ్వర్ గోల్డ్ మెడల్ సాధించడం విశేషం.ఈ సందర్భంగా కోచ్ ఎం.విజయ్ కుమార్ మాట్లాడుతూ జగదీశ్వర్ ఎంతో చురుకుగా వుంటూ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో రాణించాడని వివరించారు.గతంలో పూణే,కలకత్తాలలో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు.విజయవాడలో జరిగిన కిక్ బాక్సింగ్ ఇంటర్నేషనల్ పోటీలలో జగదీశ్వర్ ప్రథమ స్థాయిలో రాణించారు. ఈనెల 2 నుండి 6 వరకు జరిగిన పోటీ పాల్గొని గోల్డ్ మెడల్ సారించారు.అనంతరం జగదీశ్వర్ మాట్లాడుతూ తనకు అన్నివిధాలా సహకారించిన ఉపాధ్యాయులకు,కోచ్ కు,ప్రోత్సహించిన తోటి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య మండల కార్యదర్శి మల్లికార్జున నాయక్

విశాలాంధ్ర - సుండుపల్లె :అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య సుండుపల్లె మండలం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్ నాయకును గృహనిర్బంధం చేయడం దారుణమని, ప్రజా సమస్యల పట్ల ఘనం విప్పితే ప్రజా ప్రతినిధులకు అంత ఉలికిపాటు ఎందుకని తెలిపారు. మండలంలో పలు రకాల దీర్ఘకాలిక సమస్యల పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ రాజీలేని పోరాటాలు చేస్తుందని అది జీర్ణించుకోలేక ప్రజా ప్రతినిధులు కుయుక్తులు పన్నుతున్నారని.. తెలిపారు. మండలంలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగిందో నాయకులు బహిరంగంగా ప్రజలకు చెప్పాలని, గతంలో మండల సర్వసభ్య సమావేశంలో అనేక తీర్మానాలు చేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదు కాబట్టే ఈరోజు సర్వసభ్య సమావేశాన్ని అడ్డుకోవడానికి భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపు ఇచ్చిందని గతంలో చేసిన తీర్మానాలు ఏవి ఆమోదం పొందాయో ఒకసారి బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

అరటి బొప్పాయి పంటలలో నత్తల పట్ల నిర్లక్ష్యం చేస్తే తీవ్ర నష్టం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నత్తలపట్ల నిర్లక్ష్యం చేస్తే అరటి, బొప్పాయి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఉద్యాన శాఖ అధికారిణి ఆషియా, వ్యవసాయ శాఖ అధికారి జి. సుధాకర్ పేర్కొన్నారు. శెట్టిగుంట గ్రామపంచాయితీ పరిధిలోని లక్ష్మింగారిపల్లి గ్రామపరిధిలో బుధవారం అరటి, బొప్పాయి పంటల వద్ద ఉద్యానశాఖ అధికారిణి, వ్యవసాయశాఖ అధికారి రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో అరటి, బొప్పాయి పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నత్తలు తడి చిత్తడి నేలలలో ఎక్కువగా సంచరిస్తుంటాయన్నారు. ఇవి పగలంతా మట్టి పెల్లల కింద, దిట్టమైన చెట్ల పొదల్లో దాక్కొని రాత్రి పూట బయట వచ్చి పంటలను నాశనం చేస్తాయన్నారు. మొదట చిన్నగా ఆకులపై రంధ్రాలు వేసి తరువాత కాండాన్ని కొరికి తినడం వలన మొక్కలు చనిపోతాయన్నారు. రైతులు దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. భూసార పరీక్షలు తప్పనిసరిగా చేపట్టాలన్నారు. ఉద్యాన వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడులను సాధించాలన్నారు.తెగుళ్ళు ఆశించకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. రసాయన ఎరువులను పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువులను ఎక్కువగా ఉపయోగించాలన్నారు. సేంద్రియ ఎరువులను ఉపయోగించడం వలన భూమికి బలం పెరుగుతుందన్నారు.

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు విశ్వనాథ్ నాయక్ గృహనిర్బంధం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ్ నాయక్ ను బుధవారం ఉదయం సుండుపల్లె పోలీసులు హౌస్‌అరెస్ట్ చేశారు. మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సభా భవనంలో జరిగే సర్వే సభ్య సమావేశాన్ని అడ్డుకుంటామని పిలుపు ఇవ్వడంతో హౌస్ అరెస్ట్ చేశారు. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ నాయక్ తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, రైతుల సంక్షేమం కోసం సుండుపల్లి, వీరబల్లి మండలాన్ని రాయచోటి రెవిన్యూ డివిజన్లో కలపాలనే లక్ష్యంతో సమస్యను సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిరసన కార్యక్రమానికి పిలుపునిస్తే అరెస్టులు చేయడం సబబు కాదన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే కొరముట్ల

విశాలాంధ్ర-పుల్లంపేట : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఎంపిడిఒ సభాభవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి ముద్దా బాబుల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడతూ ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగానే సచివాలయ వ్యవస్థ ను ఏర్పాటు చేశామన్నారు. వైద్యాధికారి డాక్టర్ మనోజ్ మాట్లాడుతూ వరాల తో మండలంలో ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారన్నారు. 104 వాహ నాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నామన్నారు. ఆడ బ్యూఎస్ ఎఇ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం జలజీవనం మిషన్ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాల్లో ఒకటని ప్రతి ఇంటికీ మంచి నీటిని అందివ్వడమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారి కృష్ణచైతన్య మాట్లాడుతూ మండలంలో 5700 ఎకరాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇ-క్రాప్ నమోదు చేశామన్నారు. ఉపాధి హామీ ఎఒ మాట్లాడుతూ జగనన్న ఇళ్ల కార్యక్రమంలో భాగంగా 425 రోజుల పని దినాలు కల్పించామన్నారు. తాహసీల్దార్ నరసింహకుమార్ మాట్లాడుతూ మండలంలోని స్మశానాలను పంచాయతీలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, ఎంపీడీవో, ఎంఈవో, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని సన్మానించిన సురేష్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాజంపేట డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా నియమించినందుకు బుధవారం ఉదయం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులతో కలిసి తాసిల్దారు కార్యాలయం వద్ద అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష్ ను, కేంద్ర సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్ శాఖ మంత్రి నారాయణస్వామిని, మరియు కోడూరు మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తోట శివసాయి లను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కోఆప్షన్ మెంబర్ వైయస్ అన్వర్ భాష, మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ సలాం, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి గద్దం చంగల్ రాజు, ఎంఆర్పిఎస్ నాయకులు నగిరిపాటి శివయ్య మాదిగ, వెంబడి రాధాకృష్ణ మాదిగ, ఎంపీటీసీ ఆంజనేయులు, మారెళ్ళ చందు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి, జిల్లా కలెక్టర్, ఉపసర్పంచ్ శివ సాయిలు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నెంబర్ తుమ్మల సురేష్ కుమార్ ను అభినందించారు.

నేడు అయ్యప్పస్వామి భక్తుల అగ్నిగుండ ప్రవేశం

విశాలాంధ్ర - రామసముద్రం : మండలంలోని ఆర్.నడింపల్లి పంచాయతీ,శ్రీరాములపల్లి గ్రామంలో గురువారం రాత్రి 7 గంటలకు అగ్నిగుండ ప్రవేశం,మహా గణపతి, సుబ్రహ్మణ్యస్వామి అయ్యప్ప స్వామి పూజలు ఘనంగా నిర్వహించనున్నట్లు గురుస్వామి వెంకటరమణ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యంగా కన్నెస్వామి పూజలు,కత్తి పూజలు, గంట పూజలు గధ పూజలు,నేతిలో అత్తిరసాలు తీయుట,మహామంగల హారతి,తీర్థ ప్రసాదాలు వినియోగం,అన్నదాన కార్యక్రమాలు జరగనున్నట్లు గురుస్వామి వెంకటరమణ తెలిపారు.

వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

కేంద్ర మంత్రి నారాయణస్వామి

విశాలాంధ్ర -రాజంపేట: గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు అన్నమయ్య ప్రాజెక్ట్ తెగిపోయి ఏడాది అవుతున్న వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్ర మంత్రి నారాయణస్వామి అన్నారు. బుధవారం రాజంపేటలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోవడం వల్ల సుమారు 10 గ్రామాల ప్రజలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చిన ప్రభుత్వం నేటికీ పూర్తిస్థాయిలో బాధితులకు న్యాయం చేయడంలో విఫలమైందన్నారు. వరదల్లో ఇల్లు, పశువులు, ప్రాణనష్టం జరిగినప్పటికీ న్యాయం చేయలేని ప్రభుత్వం అన్నారు.జిల్లాల విభజన చేసినందుకు మాత్రాన సరిపోదని, కానీ జిల్లాలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదల అభ్యున్నతి కోసం పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులన్నీ రాష్ట్ర ప్రభుత్వం వారి స్టిక్కర్లు అంటించుకుని వారి పేరు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు.అన్నమయ్య జిల్లా ఏర్పడినప్పటికీ నేటికీ కూడా పలు శాఖలకు కార్యాలయాలు అధికారులకు కుర్చీలు కూడా లేకుండా ఉండడం దురదృష్టకరమన్నారు.అన్నమయ్య డ్యామ్ ముఖ్య ఉద్దేశ్యం రాజంపేట మునిసిపాలిటికి త్రాగునీరు ఇవ్వటం అన్నారు.అలాంటి ప్రాజెక్ట్ కొట్టుకుని పోయి ఏడాది అవుతున్న ఇప్పటికి దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు అసెంబ్లీ ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు. పార్లమెంటరీ కన్వీనర్ సాయి లోకేష్, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాటర్ పిల్లర్ యాప్‌తో మోసపోయిన మండల ప్రజలు

-రైల్వే ఉద్యోగులతో మెదలైన యాప్ సందడి -కోట్ల రూపాయలను బురిడీ కొట్టించిన యాప్ నిర్వాహకులు

విశాలాంధ్ర-నందలూరు : ప్రస్తుతమున్న టెక్నాలజీలో యాప్‌ల నిర్వాహకులు సులువుగా ప్రజలను బురిడీ కొట్టించి చదువుకున్న యువతను సైతం ఆన్‌లైన్ మోసాల బారిన పడేటట్లు చేస్తున్నారు. వంద రూపాయలకు ఐదు వందలు, వెయ్యి రూపాయలకు పది వేలు, ముప్పై వేలకు లక్షల రూపాయలు, లక్ష రూపాయలకు యాభై లక్షలు అని ఆన్‌లైన్‌లో ప్రకటనలు చూడగానే డబ్బులు సులువుగా సంపాదించాలనే అత్యాశతో చాలామంది యువత ఆన్‌లైన్ యాప్‌ల బారిన పడి మోసపోతున్నారు. అదేకోవలో ఇపుడు క్యాటర్ పిల్లర్ అనే యాప్‌తో కోట్ల రూపాయలను దోచుకొని యువతను, ప్రజలను మోసం చేస్తుండడం గమనార్హం. ఈ యాప్ గత మూడు నెలల నుండి ప్లే స్టోర్ నందు ప్రత్యక్షమై, యువతతో పాటు ఉద్యోగులు కోట్ల రూపాయలలో మోసపోయారు. ఉదాహరణకు యాప్‌ని రిజిష్టర్ చేసుకొని ముప్పై రెండు వేల రూపాయలు చెల్లిస్తే, రోజుకి పద్దెనిమి వందల రూపాయల చొప్పున 150 రోజులు యాప్ నిర్వాహకులు తిరిగి చెల్లిస్తారు. అంటే 150 రోజులకు రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు చెల్లిస్తారు. దానితో పాటు ఈ యాప్‌ను స్నేహితులకు, బంధువులకు రెఫర్ చేసి వారితో కూడా చెల్లింపులు జరిపితే రెఫరర్‌కి 5 శాతం చొప్పున ఎక్కువ ఆదాయం వస్తుందని చెప్పడంతో గొలుసు పద్ధతిలో అతి తక్కువ సమయంలో ఈ యాప్ ప్రాచుర్యం పొంది కోట్ల రూపాయలు లావాదేవీలు జరిగాయి. ఇది మొదట మోసపూరితమైనదని తెలిసినా యాప్ నిర్వాహకులు మూడు నెలల పాటు దబ్బులు చెల్లిస్తుండడంతో దీనిపై నమ్మకం పెంచుకొని మండల ప్రజలతో పాటు జిల్లాలో చాలా మంది ఈ యాప్‌లో డబ్బులు చెల్లింపులు వేసి మోసపోయినట్లు సమాచారం. కాని గత వారం రోజుల నుండి కొంత మందికి రోజువారి చెల్లింపులను యాప్ నిర్వాహకులు చెల్లించకుండా వుండడంతో పాటు మంగళవారం యాప్ పూర్తిగా బంద్ అవ్వడంతో మోసపోయామని బాధితులు విలపిస్తున్నారు. ఈ యాప్ వచ్చిన కొద్ది రోజులలోనే మరొక యాప్ రావడంతో అందులో కూడా కోట్ల రూపాయల వరకు చెల్లింపులు జరపగా ఆ యాప్ వారం రోజులలోనే ఎత్తివేయడం జరిగింది. అందులో మోసపోయినవారు కూడా ఈ క్యాట్ పిల్లర్ యాప్ నందు లక్షల రూఫాయలు చెల్లింపులు జరిపి తిరిగి మోసపోయారు. మొదట్లో చెల్లింపులు జరిపిన కొద్ది మంది లాభపడినా అతి తక్కువ రోజులలోనే ప్రాచుర్యం పొందడంతో చాలా మంది ఇందులో పెట్టుబడులు పెట్టి లక్షల రూపాయలు మోసపోవడం జరిగింది. తొలుత దీనిని రైల్వే ఉద్యోగులు ప్రాచుర్యం పొందడంలో పాత్రులవ్వగా, వీరిని నమ్మి చాలా మంది మండల ప్రజలు లక్షల రూపాయలు చెల్లింపులు జరిపి మోసపోయినట్లు సమాచారం. దీనిపై మండల ఎస్ఐ మైనుద్దీన్‌ని వివరణ కోరగా సదరు యాప్‌పై మోసపోయినట్లు ఎటువంటి ఫిర్యాదులు రాలేదని పేర్కొన్నారు. కష్టపడందే డబ్బులు రావని యువత తెలుసుకొని ఇప్పటికైనా ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు.

అనీమియా నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టి నివారించాలి:కలెక్టర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అనీమియా నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టి సమూలంగా నిర్మూలించాలని కలెక్టర్ గిరీష సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండలములోని వివిధ గ్రామపంచాయతీ పరిధిలోని నారాయణరాజుపోడు, వివిఆర్ కండ్రిక తదితర గ్రామ సచివాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టి రిజిస్టర్స్ రికార్డ్స్ ను పరిశీలించారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులకు సకాలంలో నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మహిళలు రక్తహీనతతో బాధపడుతున్న వారిని గుర్తించి బలానికి ఐరన్ టాబ్లెట్లు పౌష్టికాహారం అందించాలన్నారు. మహిళా పోలీసులు రిజిస్టర్లు సరిగా నమోదు చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామసచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలు పరిష్కరించాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టాయి. జగనన్న కాలనీలకు సిబ్బంది వెళ్లి అందరూ సమన్వయంతో పనిచేసి పూర్తి చేయాలన్నారు. జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకం పాఠశాలలో ఎలా అమలవుతున్నది మెనూ ప్రకారం సమయానికి భోజనం అందిస్తున్నారా లేదా అని వెల్ఫేర్ అసిస్టెంట్లు తరచూ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. రాజంపేట ఆర్డీఓ కోదండరామిరెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, తాసిల్దారు బి రామమోహన్, ఎంపీడీఓ సిహెచ్ నాగార్జున రావు, ఆర్డబ్ల్యూఎస్ డిఇఇ శివరుద్ర గౌడ్, ఏఈ కెవి రమేష్, పంచాయతీరాజ్ డిఇఇ తిప్పన బాలనరసింహులు, ఏఇ ఎస్ఎం భాష, వ్యవసాయశాఖ జి.సుదాకర్, ఉద్యానశాఖ ఆసియా, ఎంఈఓ రామయ్య, గ్రామసచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌లో స్కౌట్స్ అండ్‌గైడ్స్ ప్రాంతీయ శిక్షణా కేంద్రం అభివృద్ధికి కృషి:డిఈవో

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: హార్సిలీ హిల్స్ నందుగల స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ శిక్షణా కేంద్రం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తామని అన్నమయ్య జిల్లా డీఈఓ రాఘవరెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం ఆయన కార్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1959 మే 23న అప్పటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ భీమసేన్ సాచార్ హార్సిలీహిల్స్ నందు ఈ శిక్షణా కేంద్రానికి స్థలాన్ని కేటాయించగా 1962 జూన్ 24న దీనిని ప్రారంభించారన్నారు. అప్పటి నుండి 8 జిల్లాలకు చెందిన రాయలసీమ విద్యార్థులే కాకుండా దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు కూడా ఇక్కడ శిక్షణ పొందడం జరుగుతోందని ఆయన తెలిపారు. అంతటి ప్రాముఖ్యంగల ఈ శిక్షణా కేంద్రానికి చెందిన స్థలం ఆక్రమణకు గురికాకుండా తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా యూనిట్లను ఏర్పాటు చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. తమ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులలో ఒకరిని స్కౌట్స్ మాస్టర్‌గా మరొకరిని గైడ్స్ కెప్టెన్ గా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నియమించుకోవచ్చు అన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ మాస్టర్లు, కెప్టెన్లు అందరూ సేవాభావం కలిగి క్రమ శిక్షణతో పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా స్కౌట్ అధికారులు డీఈఓకు స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలకు సంబంధించి అకాడమిక్ క్యాలెండర్ ను సమర్పించారు. అనంతరం రాయచోటి ఉప విద్యాశాఖ అధికారిని వరలక్ష్మిని స్కౌట్ అధికారులు గౌరవ సూచికంగా కలిశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కడప, అన్నమయ్య జిల్లాల కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, సీనియర్ గైడ్ కెప్టెన్ శకుంతల, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - వాల్మీకిపురం : వాల్మీకిపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందు బాటులో ఉన్నాయని , ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సివిల్ సర్జన్ ఫైరోజాబేగం కోరారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ స్థానిక ఆసు పత్రిలో అన్ని రకాల కాన్పులను చేయడం జరుగుతుందని, అలాగే అన్ని రకాల జబ్బులకు వైద్య పరీక్షలను ఇక్కడే నిర్వహించి చికిత్సలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు క్రాంతి కుమార్, సోనీ,లేఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

అడవి పందుల వలన వరి పంటకు నష్టం

విశాలాంధ్ర- వీరబల్లి : మండలంలోని గుర్రప్ప గారి పల్లి సానిపాయి ఓదివీడు వంగిమళ్ళ గడికోట వీరబల్లి సంఘం వాల్లపల్లి తదితర గ్రామ పంచాయతీలలో రైతులు ఎక్కువగా వరి పంట పైనే మొగ్గు చూపారు. వరి పంట సాగు చేయాలంటే రైతు ఎన్నో కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోంది కానీ పంట చేతికి వచ్చేటప్పటికి అడవి పంది వరి పంట తొక్కి వేయడం జరుగుతున్నది. పంట పొలాల వద్ద రాత్రిపూట నిద్రలేకుండా రైతులు కాపలా కాస్తున్నారు. కానీ ఫలితం లేదు. రైతు ఉండగానే పందులు మనిషి మీదికి కూడా వస్తున్నాయని దీంతో రైతులు భయాందోళన చెందుతున్నారని ఏ పొలమైన సాగు చేయాలంటే లక్షల్లో నష్టపోతున్నారన్నారు. వరి పంటకు విద్యుత్ వైరు లాగితే అధికారులతో ఇబ్బందిగా ఉంటుందని ఉద్దేశంతో ఎవరు కూడా విద్యుత్ వైర్లు లాగకుండా కాపలా కాస్తున్నారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు గమనించి నష్టపోయిన రైతులు గుర్తించి నష్టపరిహారం వచ్చేలా చూడాలని రైతులు వాపోతున్నారు.

మంత్రిచే శశి ఆర్థోమల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం

విశాలాంధ్ర-పీలేరు: పట్టణములోని విఎస్ఆర్ కళ్యాణ మండపం పక్కన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా పీలేరులో అగ్రగామిగా ఉన్న శశి ఆర్తో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని నేడు గురువారం అట్టహాసంగా ప్రారంభిస్తున్నారని ప్రముఖ వైద్యులు, గోల్డ్ మెడలిస్ట్ శశి భూషణ్ రెడ్డి విశాలాంధ్రకు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంటరీ సభ్యులు మిథున్ రెడ్డి శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విశిష్ట అతిథులుగా హాజరై ఆసుపత్రిని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

ఎస్టీ సాధనే ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర - రామసముద్రం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నదే తమ ఏకైక లక్ష్యమని విఆర్ ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు పేర్కొన్నారు.బుధవారం రామసముద్రం తహసిల్దార్ విశ్వేశ్వర శాస్త్రికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ శ్యాముల్ ఆనంద్ కుమార్ ఏకసభ్య కమిటీని అన్నమయ్య జిల్లా పర్యటనలో విఆర్ఎస్ఎస్ సాధన సమితి పర్యవేక్షణలో నివేదిక జరగాలని కోరారు. వాల్మీకి,బోయల సాంఘిక సాంస్కృతిక విద్య,వైద్య,ఆర్థిక సామాజిక రాజకీయ వెనుకబాటు గురించి అవగాహన కలిగిన సంఘం వారిని పాలు పంచుకొని తమ సమస్యలను వినాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుగ్గిటి కృష్ణమూర్తి, శ్రీనివాసులు, మల్లికార్జున, అశోక్, కృష్ణమూర్తి, రామచంద్ర కత్తి వాలెప్ప తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపికైన మిట్స్ విద్యార్థి

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మదనపల్లె కళాశాల నందు బి.టెక్ మూడవ సంవత్సం చదువుతున్న సి.శృతి అనంతపురం జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ మహిళా హ్యాండ్‌బాల్ జట్టు టీంకు ఎంపిక అయినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ తెలిపారు. జేఎన్టీయూఏ మహిళా హ్యాండ్‌బాల్ జట్టులో ప్రాతినిధ్యం వహించడానికి ఎంపిక అయిందని తెలిపారు ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెట్ డాక్టర్. యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, ఫిసికల్ డైరెక్టర్ దామోదరన్ తదితరులు అభినందనలు తేలియాజేశారు.

ఉర్దూ సాహిత్యా పితామహుడు కవి ఇక్బాల్

విశాలాంధ్ర- గుర్రంకొండ: ఉర్దూ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహాకవి డాక్టర్ అల్లమా ఇక్బాల్ అని జామియా మసీద్ ఇమామ్ ఆఫీస్ మహబూబ్ బాషా అన్నారు. బుధవారం మహాకవి డాక్టర్ అల్లమా ఇక్బాల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉర్దూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమామ్ ఆఫీస్ మహబూబ్ బాషా మాట్లాడుతూ మహాకవి ఇక్బాల్ రాసిన 'సారే జహాసే అచ్ఛా హిందూస్థాన్ హమారా' దేశభక్తి గీతం నేటికీ భారతీయుల హృదయాలను పరవశింపజేస్తోందన్నారు. ఆయన రాసిన పలు గ్రంధాలు ఇప్పటికీ భారతదేశ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మసీదు పెద్దలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం జగనన్న గోరుముద్ద అమలు చేయాలి

విశాలాంధ్ర- రామాపురం : పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద మెనూ ప్రకారం అమలు చేయాలని మండల విద్యాధికారి రామకృష్ణుడు అన్నారు. మండలంలోని సరస్వతి పల్లి దళితవాడలో మండల ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను మధ్యాహ్న జగనన్న గోరుముద్ద పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల హాజరు నాడు నేడు పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అన్నారు.

న్యాయ సేవలపై అవగాహన

విశాలాంధ్ర-పుల్లంపేట : మండల కేంద్రంలోని కడప చెన్నై హైవే రెడ్డిపల్లి ఆర్ఎస్లో నందలూరు జడ్జి లత ఆదేశాల మేరకు రాజంపేట ఎబి ఎస్ఇ ఇస్మాయిల్ అధ్వర్యంలో గ్రామ ప్రజలకి న్యాయ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి న్యాయ సేవలు అందేలా చూడాలని తెలిపారు. స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోనూ ఇంటింటికి వెళ్లి ఉచిత న్యాయం అందరికీ అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ నెల 12న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి, ఎఇబి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 11న జిల్లాస్థాయి ఆట్య పట్య ఎంపిక

విశాలాంధ్ర-రామాపురం : ఆట్య పట్య అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ జిల్లాస్థాయి మండలంలోని హసనాపురం పంచాయతీ కొండవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలబాలికల అండర్ 17 విభాగంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆట్య పట్య జిల్లా అసోసియేషన్ కార్యదర్శి రెడ్డమ్మ పేర్కొన్నారు. మండలంలోని కొండలపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆమె మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈనెల 14 16 తేదీలలో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు 2005 జనవరి 1 తర్వాత జన్మించిన క్రీడాకారులు ఈ ఎంపిక పోటీలలో అర్హులని అమే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండవాండ్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శామీర్ భాష పిడి దయ దేవేందర్ లు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-చిట్వేలి : మానవతా స్వచ్ఛంద సంస్థ చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో 176 మంది రక్తాన్ని ఇచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో 100వ సారి రక్తదానం చేసిన డాక్టర్ వేణుగోపాల్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కేంద్రమంత్రి సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్ శాఖ మంత్రివర్యులు నారాయణస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానం మహాదానమని పుట్టినప్పుడు రక్తదానం మనిషి ప్రాణం పోస్తుందనీ దొడ్ల వాగు కుటుంబం అందరూ కలిసి 187సార్లు రక్త దానం చేయడం గొప్ప విశేషమని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు చేవ్వ శ్రీనివాసులు రెడ్డి ఉమామహేశ్వర రెడ్డి వైఎస్ఆర్ కార్యకర్తలు బీజేపీ రాజంపేట ఇంఛార్జి సాయి లోకేష్ రాష్ట్ర నాయకుడు రమేష్ నాయుడు అకేపాటివెంకటరెడ్డి తొంబరపు సుబ్బారాయుడు మండల పరిధిలోని బీజేపీ కార్యకర్తలు అభిమానులు పోలీస్ సిబ్బంది డి ఎస్ పి శివభాస్కర్ రెడ్డి, సిఐ విశ్వనాథరెడ్డి, ఎస్ఐ సుభాష్ చంద్రబోస్, ఎంఆర్ఓ మురళీకృష్ణ, ఎంపిడిఒ మోహన్, అన్నిశాఖల ప్రభుత్వ అధికారులు ప్రదనోపాధాయులు కృష్ణమూర్తి రాజశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఎన్‌సిసి విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్న శ్రీవారి ఆలయం

ఆలయ పనులను పరిశీలించిన ఈఓ



విశాలాంధ్ర-గాలివీడు : శ్రీవారి ఆలయం త్వరలో ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్నట్లు ఈఓ కొండారెడ్డి పేర్కొన్నారు.బుధవారం గాలివీడులో పర్యటించిన ఆయన పెద్దూరు బ్రాహ్మణవీధి వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కమిటీ సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు. త్వరలోనే విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుడతామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు వీరారెడ్డి, హరిక్రిష్ణ, రెడ్డి రిషికేశ్, నాగరాజు, నాగేంద్ర ఆచారి,మహేష్, నరసింహులు, బబ్లూ, యోగానంద్, కిరణ్ పాల్గొన్నారు.

రైతుభరోసా కేంద్రం పరిధిలో నానో యూరియా

విశాలాంధ్ర-పీలేరు: కెవిపల్లి మండలం లోని కెవిపల్లి రైతుభరోసా కేంద్రం పరిధిలో నానో యూరియా మీద డెమో జరిగింది.ఇందులో భాగంగా రైతులకు ప్రయోగాత్మకంగా నానో యూరియాను ఎలా ఉపయోగించుకోవాలో చూపించి వివరించటం జరిగింది.ఈ కార్యక్రమంలో పీలేరుఏడిఏ రమణ రావు మాట్లాడుతూ,గుళికలు రూపంలో ఉన్న యూరియా కంటే నానో యూరియా వలన ఎటువంటి భూ కాలుష్యం ఉండదని దానికంటే తక్కువ ధరకు లభిస్తుందని రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి కెవిపల్లి మండల వ్యవసాయాధికారిని శ్రావణి,ఏఈఓలు అనితాదేవి,ఇంద్రసేన రెడ్డి,ఆర్బికే సిబ్బంది శ్రీనివాస్,అనిత మరియు రైతులు పాల్గొనటం జరిగింది.

బెస్తలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలి

- బెస్త సాధికారత సంఘం నాయకుల డిమాండు

విశాలాంధ్ర - మదనపల్లె : మత్స్యకార సొసైటీలను బలోపేతం చేయడానికి,మత్స్య పరిశ్రమ అభివృద్ధికి పాటుపడల్సిన అధికారులు సొసైటీలతో కుమక్కై అన్యాయం చేస్తున్నారని చిత్తూరు జిల్లా మత్స్య కారుల సేవ సంఘం నాయకులు ముడితం వెంకట రమణ, క్రిష్ణమూర్తిలు విమర్శించారు. మత్స్యకారుల సమస్యలపై బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బెస్తలను ఎస్టీ జాబితాలో చేర్పించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెస్తాలను ఎస్టీ జాబితాలో చేర్పిం చాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వాలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం చేపలు పట్టడం ద్వారానే జీవనం సాగించే బెస్తల జీవన విధానం దారుథల్ల ణంగా వుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్టీ జాబితాలో చేర్పించాలనే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు.చేపలు పట్టే సాంప్రదాయ వృత్తి నిర్వహిస్తున్న బెస్త, గంగ థల్లపుత్రలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, మత్స్యకార సొసైటీల ద్వారా చేపలు విక్రయించడానికి స్టాల్స్ కేటాయించాలని కోరారు.మత్స్యకార సొసైటీలు కొంత మంది చేతుల్లో ఉన్నాయని,వాటిలో కొత్తగా సభ్యులు చేరడానికి అవకాశం వున్న వాటిని ఏర్పాటు చేసిన వారు ఎక్కడ వున్నారో తెలియని పరిస్థితి నెలకొందని విమర్శిం చారు.అధికారులు,సొసైటీ నిర్వహకులు కుమ్మకై సొసైటీలను నాశనం చేస్తున్నారన్నారు.రాజకీయాలకు అతీతంగా బెస్తల సంక్షేమానికి పాటు పడుతామని ప్రకటించారు. తమను ఎస్టీ జాబితాలో చేర్పించే వారికి సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ఈ సమావేశంలో రఘుబాబు, గిరిధర్, సుబ్రహ్మణ్యం, ప్రకాష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయం పేరిట ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్న సీఎం: టీడీపీ

విశాలాంధ్ర - మదనపల్లె : సామాజిక న్యాయం పేరిట సీఎం జగన్ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, వైసీపీలో సామాజిక న్యాయం సొంత సామాజిక వర్గానికేనా అని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపించారు.ఇది అన్ని కులాలకు ఇది వర్తించదా..? అని ప్రశ్నించారు. బుధవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ అన్ని కులాలను సమానత్వం వైపు తీసుకెళ్లడమే సామజిక న్యాయమని, ముఖ్యమంత్రి సామాజిక న్యాయం పేరు చెప్పి తమ సామాజిక వర్గానికి న్యాయం చేసుకుంటున్నారని ఆరోపించారు.ఇందులో భాగంగా రాయలసీమలో మొత్తం 52 ఎమ్మెల్యే స్థానాలు ఉంటే అందులో 8 రిజర్వేషన్లు,4 సీట్లు ఇతరులకు ఇచ్చి మిగిలిన 42 సీట్లు తమ సామాజిక వర్గానికి ఇచ్చారని గుర్తు చేశారు.మొత్తం ఏపిలో నేడు 51 మంది ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి చెందిన వారు ఎమ్మెల్యేలుగా కొన సాగుతున్నారని వెల్లడించారు.ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పోస్టులు రాష్ట్రంలో 981 ఉంటే దాదాపు 742 పోస్టులు తమ వారికే కట్టబెట్టారని గుర్తు చేశారు.నామినేటెడ్ పోస్టుల్లోనూ 76శాతం తమ కులానికి,సొంత సామాజిక వర్గానికి న్యాయం చేశాడని నిప్పులు చెరిగారు.అలాగే టీటీడి పాలక మండలిలోను 36 మందికి సభ్యులను పెంచి తన సామాజిక వర్గానికి 11 మందికి స్థానం ఇచ్చారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైస్ ఛాన్స్ లర్ పోస్టుల్లోనూ తమ సామాజిక వర్గానికే అగ్ర తాంబూలం వేశారని పేర్కొన్నారు.ఇందులో 83 శాతం మందికి సొంత సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నట్లు వివరించారు.ప్రభుత్వం 42 మందిని సలహా దారులుగా నియమించుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని విమర్శలు చేశారు.ఇటీవల జరిగిన డి.ఎస్.పి బదిలీల జాబితాలోను 52 మందికి పోస్టింగ్స్ ఇవ్వగా,ఇందులో 11 సొంత సామాజిక వర్గానికి కేటాయించి మరికొన్ని ఖాళీగానే ఉంచా రన్నారు.రాష్ట్రంలో విధ్వంసక పాలన నడుస్తోందని,ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ నవీన్ చౌదరి టిడిపి నాయకులు ప్రతాప్,ఉదయ్ కుమార్,సిద్దుల నాయుడు,శ్రీనివాసులు,రమణ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ పెట్టుబడిదారుల ప్రవేశాన్ని ప్రభుత్వం నియంత్రించాలి

- టిడిపి నాయి బ్రాహ్మణ సాధికారిక సమితి రాష్ట్ర సభ్యులు విజ్ఞప్తి

విశాలాంధ్ర - మదనపల్లె : కుల, మత, వర్గ, వర్ణానికి అతీతంగా తరతరాలుగా కుల వృత్తిగా భావిస్తూ జీవ నోపాధి పొందు తున్న నాయి బ్రాహ్మణ వృత్తిలోకి రిలయన్స్ లాంటి కార్పొరేట్ పెట్టుబడి దారులు ప్రవేశించి దుకాణాలు ఏర్పాటు చేయబో తున్నారని, వారి ప్రవేశాన్ని ప్రభుత్వం అడ్డుకోవాలని కోరుతూ మదన పల్లి మండల తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేసినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ నాయి బ్రాహ్మణ సాధికారక సమితి రాష్ట్ర సభ్యులు మంగళ ప్రభాకర్ తెలిపారు.అలాగే బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర బీసీ నాయిబ్రాహ్మణ సాధికారిక సమితి కన్వీనర్ వైద్యం శాంతారామ్ పిలుపు మేరకు సెలూన్ లలో రోజంతా కష్టపడి పనిచేస్తే వచ్చే కొద్దిపాటి ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకోవడం చాలా కష్టమైం దని,అలాంటి సమయంలో రిలయన్స్ లాంటి కార్పొరేట్ సంస్థలు,బడా పెట్టుబడి దారులు నాయి బ్రాహ్మణ వృత్తిలోకి ప్రవేశించడాన్ని ఖండిస్తున్నామ న్నారు.కార్పొరేట్ పెట్టుబడిదారులు వృత్తిలోకి ప్రవేశించడాన్ని ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.కులవృత్తి దారులమైన తాము కార్పొరేట్ బడా బాబులు దగ్గర జీతగాళ్లుగా మారడానికి దోహదపడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కార్పొరేట్ పెట్టుబడిదారులు తమ విధానాలను మార్చు కోవాలని కోరారు.ఈ కార్యక్రమం మంజునాథ్,నవీన్,శ్రీకాంత్, మంజునాథ్,సాయిశ్రీనాథ్, మనోహర్,ఈశ్వర్ పాల్గొన్నారు.

లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందండి

విశాలాంధ్ర - మదనపల్లి: మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయాన్ని ఎవరైనా పొందవచ్చునని మదనపల్లి సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జిశ్రీ పి భాస్కర రావు బుధవారం పేర్కొన్నారు. నేడు న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ఆయన మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి స్టాల్ ను ఆయన ప్రారంభించారు.ఈనెల 12వ తేదీన జరగబోయే మెగా లోక్ అదాలత్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏళ్ల తరబడి పరిష్కారం కాని కేసులు లోక్ అదాల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోన్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని న్యాయమూర్తి పేర్కొన్నారు.మదనపల్లి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ మురళీకృష్ణ మాట్లాడుతూ నేడు సమాజంలో లీగల్ సర్వీసెస్ ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని విద్యార్థులు తప్పకుండా చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో వున్న కేసులన్నీ కూడా లోక్ అదాలతో ద్వారా పరిష్కరించడం హర్షనీయమని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆర్ కృష్ణవేణి, ,అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతాలు నివారించడమే కర్తవ్యం

ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ ఎన్.వి.ఎస్ సుబ్బ రాజు

విశాలాంధ్ర-పీలేరు: విద్యుత్ ఘాతాలు నివారించుట మొదటి కర్తవ్యమని ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ డైరెక్టర్(టెక్నికల్) ఎన్.వి.ఎస్ సుబ్బరాజు అన్నారు. బుధవారం ఉదయం స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలోఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. ఈమధ్య విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అవి నివారిం చేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని అవసరం ఉందని పేర్కొన్నారు.వ్యవసాయ భూముల దగ్గర గాని ఇళ్లలో కానీ ఏమైనా విద్యుత్ సమస్యలు ఏర్పడితే వారే రిపేర్లు చేసుకుంటున్నారని అది చాలా ప్రమాదకరమని అన్నారు. విద్యుత్ సమస్యలకు సంబంధించి 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలిపేలా ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. సిబ్బంది 33 కే.వి.ఏ లైన్ నందు పోల్ టు పోల్ తనిఖీ చేయా లన్నారు. వినియోగదారుల నిర్లక్ష్యం వల్ల వారికి ప్రమాదం సంభవించినా అది డిపార్ట్మెంటు పై అపవాదు పడుతుం దన్నారు. ఇటీవల అనంతపురం జిల్లాలో విద్యుత్ ఘాతానికి నలుగురు కూలీలు మరణించగా సబ్ డివిజన్ పరిధిలోని మొత్తం సిబ్బందిపై సస్పెండ్ కావడం జరిగిందని. కాబట్టి సిబ్బంది ఆ సంఘటనను ఒక గుణపాఠంగా నేర్చుకోవాలని అన్నారు.విద్యుత్ బకాయిల వసూలు చేయడంలో నిర్లక్ష్యం చేయరాదని ముఖ్యంగా గవర్నమెంట్ శాఖల నుండి అత్యధిక బకాయిలు రావాల్సి ఉందని అన్నారు. బకాయిలన్నీ రాబడితే డిపార్ట్మెంట్ నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వ సంస్థ, ప్రైవేటు సంస్థ అనే తారతమ్యం లేకుండా విద్యుత్ బకాయిలు ఉన్న సంస్థలకు విద్యుత్ ఆపేయాలని ఆదేశిం చారు. విద్యుత్ బకాయిలు వసూలు చేసినప్పుడే నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు అందించే దానికి అవకాశం ఉందని అన్నారు.ఈనెల ఆఖరుకు 40 వేలు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు వస్తాయని అప్పుడు ఇంకా నాణ్యమైన విద్యుత్ అం దించ వచ్చన్నారు. విద్యుత్ ఘాతాల నివారణ, బకాయి వసూలు రాబట్టుట, నాణ్యమైన విద్యుత్తు వినియోగదారులకు అందించుట తదితర అంశాలపై సిబ్బంది దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. సురేష్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శివయ్య, సుధాకర్, పీలేరు ఏ.ఈ(ఆపరేషన్స్) పురుషోత్తం, పీలేరు అర్బన్, పీలేరు రూరల్, కె.వి పల్లి, చిన్నగొట్టిగల్లు, వై వి పాలెం, కలికిరి, కలకడ, వాయల్పాడు, గుర్రంకొండ మొదలగు 9 మండలాల నుండి ఏఈలు, లైన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

హక్కులు అడుగుతారని అరెస్టు చేయిస్తారా?

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:చుండుపల్లిలో సర్వసభ్య సమావేశాలు జరుగుతాయని సిపిఐ కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు విశ్వనాథ్‌ని తెల్లవారు జామున 5 గంటలకు ఇంటి దగ్గరే గృహనిర్బంధన చేయడం అనేది కరెక్ట్ కాదని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వింగిమల రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పక్కనే ఉన్న రాష్ట్రంలో రైతుల ఆవేదన ఏదో మీరు కూడా ప్రభుత్వాలు తెలుసుకోవాలని మోటర్లకు మీటర్లు బిగించే విధానాన్ని కెసిఆర్ ఏది ఏం చెప్పినప్పటికైనా బిగించానని ఆయన ధీమా వ్యక్తం చేసిందని వలన రైతులు కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలుసుకొని ప్రజల సమస్యలు ఏ విధంగా ఉన్నాయి మనం ఏం చేస్తున్నామని ఆలోచన చేయాలని అరెస్టు చేసిన దానివలన ప్రజా వ్యతిరేకత పెరగడమే కానీ సానుకూలమేమీ ప్రభుత్వాలకు కనిపించదన్నారు. ఇటువంటి అరెస్టులు ఎన్ని చేసినా కూడా మేము ఉద్యమాలు సాధించి రైతులకు సన్నాసిన్న గారు అందరికీ కూడా న్యాయం జరిగే విధంగా పోరాటాలు చేస్తామని ఆయన ఆవేదన చేయడం జరిగింది.

వాలీబాల్ జాతీయ జట్టుకు ఎంపిక

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి కి చెందిన మెడికల్ స్టోర్ అన్నా రెడ్డి కుమారుడు శెట్టిపల్లి పవన్ కుమార్ రెడ్డి వాలీబాల్ అండర్ 18 జాతీయ జట్టుకు ఎంపికైనట్లు వాలీబాల్ జిల్లా కోచ్ శ్రీనివాసరాజు బుధవారం తెలిపారు. నవంబర్ 14 నుంచి జమ్మూ కాశ్మీర్ లో జరిగే ఆల్ ఇండియా జట్టు పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరఫున ఆడనున్నట్లు తెలిపారు. బొబ్బిలిలో జరిగిన పోటీలలో విశేష ప్రతిభ కనబరిచినందుకు జాతీయ జట్టుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇదివరకే జాతీయస్థాయి సబ్ జూనియర్ జట్టుకు ఎంపికై పశ్చిమ బెంగాల్లో జరిగిన పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరఫున ఆడారు .జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనందుకు జిల్లా సెక్రెటరీ ఖాదర్ వలీ, వైస్ ప్రెసిడెంట్ షామీర్ భాష, వాలీబాల్ కోచ్ గౌస్ భాష, లు అభినందించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి ఇండియా జట్టులో స్థానం కొరకు కృషి చేస్తానన్నారు .

తుంపర్ల సేద్యంతో అధిక దిగుబడులు సాధ్యం

జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరి

విశాలాంధ్ర - వాల్మీకిపురం : తుంపర్ల సేద్యంతో అధిక దిగుబడులు సాధ్యమని జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో వాల్మీకిపురం, కలికిరి, గుర్రంకొండ మండలాల వి హెచ్ ఏ, విఏఏ, వి ఎస్ ఏ, ఆర్ బి కే ఇన్చార్జిలకు బుధవారం వాల్మీకిపురంలో అంతిమ తనిఖీలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా సూక్ష్మ నీటి అధికారి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డ్రిప్ ఇరిగేషన్ ద్వారా తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేసేందుకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, నాణ్యమైన ఉత్పత్తులను సాధించవచ్చునన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆర్బికేల ద్వారానే డ్రిప్ ఇరిగేషన్ పథకాలను అమలు చేయాలని సూచించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తనిఖీలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడి అహ్మద్, ఏవో హేమలత ,ఏఎంఐపి సిబ్బంది పాల్గొన్నారు.

400 లీటర్ల సారాయి ఊట ధ్వంసం

విశాలాంధ్ర-పీలేరు: ముందస్తు సమాచారం మేరకు పీలేరు మండలం మెళ్లచేరువు గ్రామంకు చుట్టు పక్కల గల అడవి ప్రాంతంలో దాడులు చేయగా సుమారు 400 లీటర్ల బెల్లం ఊట ఉండగా ధ్వంసం చేసి కేసు నమోదు చేశామని పీలేరు ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. వై. గురుప్రసాద్ తెలిపారు. ఈ దాడులలో ఎస్ ఐ.లక్ష్మి నరసయ్య,పీలేరుఎస్ ఈబిసిబ్బంది, ఎస్ ఈబి అడిషనల్ ఎస్పీ స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోండి: జడ్జి

విశాలాంధ్ర-పీలేరు: జాతీయ న్యాయ సేవ దినోత్సవం జరుపుకుంటున్నామని, పీలేరు కోర్టు ప్రాంగణంలో మండల సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవ దినోత్సవం సందర్భంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా న్యాయసేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సాకే జ్యోతి పేర్కొన్నారు. జడ్జి మాట్లాడుతూ 1995 నవంబర్ 9న జాతీయ న్యాయ సేవ చట్టం అమలులోకి వచ్చింది. అప్పటినుండి ప్రతి ఒక్కరూ బాధ్యతగా జరుపుకోవాలని న్యాయ విలువలు ప్రతి ఒక్కరూ తెలుసు కున్నప్పుడే సమాజంలో మనమందరం బాగుంటామని, చట్టం అనేది పొడుగు బలహీన వర్గాలకు అధిక ప్రార్ధన తీర్మాలనేది ఈ న్యాయ సేవా దినోత్సవం ముఖ్య ఉద్దేశమని కోర్టులో ఎక్కువ సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కేసులను ఈ లోక్ అదాలత్ లో త్వరితగతిన కేసులు పరిష్కారం చేసుకోవచ్చని తెలియజేశారు. ఈనెల 12వ తేదీన జాతీయ లోక్ అదాలత్ పీలేరు కోర్టు ప్రాంగణంలో నిర్వహిస్తారని దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనకు జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి, న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

ఉర్దూ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన కవి ఇక్బాల్

విశాలాంధ్ర - వాల్మీకిపురం : ఉర్దూ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహాకవి డాక్టర్ అల్లమా ఇక్బాల్ అని చింతపర్తి ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సలీమ్ ఖాన్ అన్నారు. చింతపర్తిలోని ఉర్దూ పాఠ శాలలో బుధవారం మహాకవి డాక్టర్ అల్లమా ఇక్బాల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉర్దూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహాకవి ఇక్బాల్ రాసిన 'సారే జహాసే అచ్చా హిందూస్థాన్ హమారా' దేశభక్తి గీతం నేటికీ భారతీయుల హృదయాలను పరవశింపజేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రిజ్వానా బేగం, ఇర్షాద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం

విశాలాంధ్ర - వాల్మీకిపురం : వాల్మీకిపురం పడమర పొలిమేర ధర్మపథంలో వెలసిన శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయస్వామి సమూహ దేవాలయంలో బుధవారం శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. షిరిడి సాయి సాలిగ్రామ తిరు నారాయణ ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వేద పండితులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. వల్లి దేవసేన ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణానికి ముస్తాబు చేశారు. సాంప్రదాయబద్ధంగా భాసింగ దారణ, మంగళ వాయిద్యాలు నడుమ మాంగల్య ధారణ, తలంబ్రాలు సమర్పణ, హోమాధి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో చేశారు. అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. భక్తులు ఆలయంలోని శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయస్వామి, సుబ్రహ్మణ్యస్వామి, శనేశ్వర స్వామి, సిద్ధి గణపతి, లింగోద్భవ మహాశివునికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకోగా భక్తులకు అన్నసంతర్పణ, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.

ఏపియస్ గురుకుల పాఠశాలలో వేలం

విశాలాంధ్ర-కెవిపల్లి: ఆంధ్రప్రదేశ్, బాలుర గురుకుల ఏపియస్, పాఠశాలలోని నిరూపయోగంగా ఉన్న వస్తువులపై వేలంపాటను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ తెలిపారు.ఈ వేలంపాటలో పాల్గొన్నదలచినవారు ముందు 2శాతండిపాజిట్ చెల్లించి నిరూపయోగంగా ఉన్న వస్తువులపై వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర - రామసముద్రం : ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ కుసుమ కుమారి, వైస్ ఎంపీపీ వెంకట రమణా రెడ్డి, కన్వీనర్ భాస్కర్ గౌడ్ లు తెలిపారు.బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.మెడికల్ ఆఫీసర్ లీలను అన్ని అడిగి ప్రజల వైద్యంపై పూర్తిస్థాయిలో తెలుసు కున్నారు. ప్రజలకు వైద్య సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు.రాత్రి సమయంలో స్టాఫ్ నర్సులు తప్పనిసరిగా ఆసుపత్రిలో ఉండాలన్నారు. వైద్యశాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఎమ్మెల్యే నవాజ్ బాషా దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

ఓటు వేయడాన్ని బాధ్యతగా గుర్తించాలి: తహశీల్దారు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఓటు నమోదు చేసుకోవడానికి, ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని తాసిల్దారు బి రామమోహన్ సూచించారు. ఆ దిశగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థిని విద్యార్థులు స్వీకరించాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఓటు నమోదుపై అవగాహన ర్యాలీని తాహశీల్దారు అధ్వర్యం లో పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. దేశ భవిష్యత్తు కోసం మంచి నాయకుడిని ఎన్నుకోవడం అనేది ఓటుతోనే సాధ్యమన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటు నమోదు మార్పులు చేర్పులు వంటి కార్యక్రమాన్ని చేపట్టనున్నామన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థులు యువతపై ఆధారపడి ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కే ప్రజల చేతిలో వజ్రాయుధమన్నారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ప్రజల బాధ్యత అన్నారు. దేశ అభివృద్ధిలో అర్థవంతమైన భాగస్వామ్యాన్ని కల్పించడం తోపాటు సమాజాభివృద్ధికి ఓటు హక్కు దోహదం చేస్తుందన్నారు. ఓటర్లలో చైతన్యం వెల్లి విరిస్తేనే అభివృద్ధికి బాటపడుతుందన్నారు. సమర్థ పాలన సామాన్యుడైన ఓటర్ చేతిలో ఉందన్నారు. ఎంపీడీఓ సిహెచ్ నాగార్జున రావు, పాలకొండ్రాయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మండల ప్రవీణ్ కుమార్, కళాశాల విద్యార్థులు ఓటు అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు.

నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేవు: ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు పట్ల మాట్లాడిన సీపీఐ నాయకుడు బి విశ్వనాథ నాయకులను గృహనిర్బంధం చేయడం దారుణమని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో వంకలు వాగులు గుట్టలు భూ కబ్జాలు జరుగు తుండడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ప్రాజెక్టులు కొట్టుకు పోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్న సందర్భంలో రైతుల పక్షాన మాట్లాడిన పాపానికి గృహనిర్బంధం చేయడం దుర్మార్గమని ప్రాజెక్టులకు వెంటనే మరమ్మతులు చేపట్టి రైతులను ఆదుకోవాలని అలాగే రోళ్లమడుగు మంచినీటి పథకం ద్వారా సుండుపల్లె వీరబల్లి మండలాలు ప్రజలకు తాగునీరు అందిం చాలన్నారు. జల రవాణా ప్రాజెక్టు సాగునీటి కాల్వలు తెస్తామని నిర్లక్ష్యం చేస్తున్నాం వాస్తవాలు కాదా ఇలాంటి మండ లాల సమస్యలపై మాట్లాడితే ప్రజాసంఘాల గొంతునొక్కడం ఎంతవరకు న్యాయమని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రశ్నించారు అక్రమాలకు ఇకనైనా ఫుల్‌స్టాప్ పెట్టాలని లేనిపక్షంలో ప్రజాసంఘాలు ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రామానుజులు, కృష్ణయ్య, మహాదేవ, నాగరాజ, నాగయ్య పాల్గొన్నారు.

రక్తదానం ఆవశ్యకత పోస్టర్ల విడుదల

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: బేతల్ కాలనీ లో ఉన్న దివ్య తేజ స్కూల్, రాజు హై స్కూల్, బ్రిలియంట్ పబ్లిక్ స్కూల్ వారి యాజమాన్యం తో దీప బ్లడ్ బ్యాంక్ వారు ప్రచురించిన రక్తదానం చెయ్యడం వల్ల ఉపయో గాలు, రక్తదానం ఆవశ్యకతపై పోస్టర్లను ఆవిష్కరిం చినట్లు నేషనల్ బ్లడ్ ప్రమోటర్ బ్లడ్ మోటివేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ తెలిపారు. స్కూల్స్ లల్లో చదువుకునే వయస్సు నుంచే రక్తదానం మీద విద్యార్థులకు అవ గాహన సదస్సులు ఏర్పాటు చేసి రక్తం ఆవశ్యకతను విద్యార్థి దశ నుండే చెయ్యాలని స్కూల్స్ యాజమాన్యం కు విజ్ఞప్తి చేశారన్నారు. ఈ కార్యక్ర మంలో హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ బ్లడ్ ప్రమోటరు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రవీంద్ర నాయక్, కమిటీ సభ్యులు ఆసిఫ్ నవ్వాజ్ అబ్దుల్లా పాల్గొన్నారు.

మురికికుంటగా మారిన గంగమ్మ జాతర రోడ్డు :సీపీఐ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: మండలం అనంతపురం గ్రామ పరిధిలోని గంగమ్మ జాతర మూడు రోడ్ల కూడలి మురికికుంటగా మారిందని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం మురికి గుంటగా మారిన రోడ్డును పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం గంగమ్మ జాతర మూడు రోడ్ల కూడలిలో అనేకమంది ప్రజలు భక్తులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆ రోడ్డుపై ఏర్పడిన మురికి కుంటున్న దాటాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చుట్టుపక్కల ప్రజలకు విష జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. కానీ ప్రజలు భక్తులు ఎదుర్కొంటున్న సమస్య వాళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పక్కనే సచివాలయం ఉన్న పంచాయతీ సిబ్బంది గానీ మండల స్థాయి అధికారులు గానీ పట్టించు కోలేదని ఇప్పటికే అనేకమంది భక్తులు ప్రజలు వాహనాల్లో కిందపడి కాళ్ల చేతులు విరిగాయని కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు అసౌకర్యంగా ఉన్న ఈ మురికికుంటను తొలగించి శాశ్వత నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పేరుకే అధికార పార్టీ ప్రజాప్రతి నిధులం

- ప్రజలకు మంచి చేయలేని సమావేశాలేందుకు?
- కనీస విలువలు లేవని సర్వసభ్య సమావేశానికి మొహం చాటేసిన ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర - సుండుపల్లె : ప్రజలకు రైతులకు మంచి చెయ్యలేని సర్వసభ్య సమావేశాలు ఎందుకని వైస్ ఎంపీపీ కదిరిచేని రెడ్డమ్మ, చిన్నగొల్లపల్లి సర్పంచ్ రామ జయచంద్రలు తెలిపారు. బుధవారం సుండుపల్లి మండల కేంద్రానికి సమీపం లోని రెడ్డివారిపల్లి లో మాజీ జెడ్పిటిసి యర్రపు రెడ్డి జయమ్మ అధ్యక్షతన పాత్రి కేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరుకే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతున్నామని ఎంపీటీసీ లు నాగేశ్వర, చంద్రకళ, అమ రావతి, నల్లప్ప గారి నాగవేణిలు పాత్రికేయులు ఎదుట వాపోయారు. వీరితోపాటు బాగంపల్లి సర్పంచి శ్రీలతమ్మ సైతం సమావేశానికి హాజరు కాలేదని తెలియపరిచారు. కేవలం ఎంపీటీసీలుగా నామమాత్రంగా ఉన్నామని కోట్లాది రూపాయలు నిధులు వస్తే ఆ నిధులను సైతం తమ గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులకు వినియోగించ కుండానే కొంతమంది మింగేశారని అన్నారు. కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం మండలాన్ని నాశనం చేస్తున్నారని, వైసీపీ పూర్తి స్థాయిలో వ్యతిరేకతను మూటగట్టు కుంటుందన్నారు. ఇదంతా తెలిసినా ప్రజా ప్రతినిధులు సైతం నోరు మెదపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల కంటే టీడీపీ నుండి వచ్చిన వారికే సుండుపల్లెలో ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.ఈ కార్యక్ర మంలో వైసీపీ నాయకులు కరీం భాష, మోహన్ రెడ్డి, నల్లప్ప గారి బాబురెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

300 స్కేల్ప్ వేయిన్ సెట్‌లు పంపిణీ

విశాలాంధ్ర- రామాపురం : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో లక్కిరెడ్డి పల్లి, దియ్యాలవాండ్లపల్లి కుడు ముల రామలింగారెడ్డి సహ కారంతో, రామా పురం లోని ప్రభుత్వ ఆసుపత్రికి 300 స్కేల్ప్ వేయిన్ సెట్లను అందజేశారని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్కడ చూసినా జ్వరాలు విపరీతంగా ఉన్నాయని ఆసుపత్రికి వెళ్లి చూపించుకునే రోగులకు స్కేల్ప్ వేయిన్ కొరతను గుర్తించి కుడుముల రామ లింగారెడ్డి రామాపురం ప్రభుత్వ ఆసుపత్రికి 300 స్కేల్ప్ వేయిన్ సెట్లను అందజేశారు. అనంతరం రామాపురం మెడికల్ ఆఫీసర్ విజయకుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సేవలు అభినంద నీయం అని, వారు చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకో వాలన్నారు. మా ఆసుపత్రిలో ఉన్న కొరతను గుర్తించి 300 స్కేల్ప్ వెయిన్ సెట్లను రామలింగారెడ్డి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని, రాబోయే రోజుల్లో మా ఆసుపత్రికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్‌కి తెలిపారు. అనంతరం దాత కుడుముల రామలింగారెడ్డి మాట్లాడుతు ప్రభుత్వ ఆసుపత్రికి నా వంతుగా 300 స్కేల్ప్ వేయిన్ సెట్ లను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ శివారెడ్డి, లయన్ హరీష్ చంద్ర, నందని ట్రావెల్స్ వినోద్ కుమార్ నాయక్, ఆసుపత్రి సూపర్వైజర్ రాఘవేంద్ర రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనుచరులే భూకబ్జాలకు పాల్పడ్డారు

వైసీపీ మండల కన్వీనర్

విశాలాంధ్ర -రాజంపేట : రాజంపేట నియోజకవర్గ కేంద్రం లోని నందలూరు మండలంలో శాసన సభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి వర్గీయులు సుమారు 112 ఎకరాల ప్రభుత్వం భూమిని భూకబ్జాకు పాల్పడ్డారని నందలూరు మండలం వైసీపీ కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి అన్నారు. బుధవారం రాజంపేట ఆర్ అండ్ బి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నందలూరు మండలంలో ఎమ్మెల్యే అనుచరులు భూ కబ్జాలకు పాల్పడుతూ తనపై ఆరోపణలు చేయడం తగదన్నారు. టీడీపీ అధికారంలో ఉండగా అప్పుడు కబ్జాకు పాల్పడి వైసీపీ లో చేరి వాటి క్రమబద్దీకరణకు ప్రయత్నాలు చేస్తున్న కొందరిపై కలెక్టర్ గిరీషా కు ఫిర్యాదు చేశారన్నారు. పార్టీని నమ్ముకున్న వారికి, పేద ప్రజలకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కోరిక మేరకు భూములు ఇవ్వాలన్నదే మా ఆకాంక్ష అన్నారు. తనపై భూ కబ్జాలు చేసినట్టు టీడీపీ నుంచి వచ్చి మళ్ళీ ఇతర పార్టీలోకి వెళ్లే వారు తనమీద బురద చల్లే విధంగా ఆరోపించడం తగదన్నారు. జగనన్న కాలనీలు ఎక్కడో మండల కేంద్రానికి దూరంగా కట్టే బదులు, ప్రభుత్వ కబ్జా భూములు స్వాధీనం చేసుకుని అందులో కట్టాలని డిమాండ్ చేశారు.ఆల్విన్ కర్మాగారం వద్ద, తాళ్ళపాక వద్ద భూ కబ్జాలో అసలు వారిని వదిలి అమాయక అధికారులను బలి చేశారని ఆరోపించారు. వారి కబ్జాలు నియోజకవర్గ పరిధిలోని అన్నీ ప్రాంతాల్లో కొనసాగు తున్నాయన్నారు. నాపై చేస్తున్న ఆరోపణలకు కబ్జాలు చేసి ఉంటే తనపై చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే ఆ దమ్ము వారికి ఉందా? అని ప్రశ్నించారు.

నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణ

- డిఎస్‌డిఒబి హరికృష్ణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ కళాశాలలో అన్నమయ్య జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు, ఉచిత భోజన వసతితో కూడిన శిక్షణలను అందిస్తున్నట్లు డి.ఎస్.డి.ఒ బి. హరికృష్ణ తెలిపారు. ఈ మేరకు బుధవారం రాయచోటిలో పత్రికలకు అందజేసిన ప్రకటనలు శిక్షణ సంబంధించిన వివరాలను హరికృష్ణ తెలియపరిచారు. ఐటిఐ, డిగ్రీ, బి టెక్, పూర్తి చేసిన వారు చదువుతున్న యువతీ, యువకులు అర్హులు అన్నారు. ఈ శిక్షణలు లినెల్లూరు జిల్లాలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్మెంట్, విశాఖపట్నం లోని , శ్రీకాకుళంలోని టెక్నాలజీ సెంటర్, గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలలో జరుగుతాయన్నారు. నెల్లూరులోని ఐఐటిఎం లో ఫెసిలిటీ మేనేజర్, టూర్ మేనేజర్, ఈవెంట్ ప్లానర్ కోర్స్ లలో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. విశాఖపట్నంలోని సి.ఈ.ఎం.ఎస్ లో మెకాట్రానిక్స్ డిజైనర్ అండ్ సిస్టం ఇంటిగ్రేటర్, ప్రోడక్ట్ డిజైన్ ఇంజనీర్ మెకానికల్, ఆటోమేషన్ అండ్ రోబోటిక్స్ ఇంజనీర్ కోర్స్ లలో శిక్షణ ఇవ్వబడతాయన్నారు. శ్రీకాకుళంలోని ఎం.ఎస్.ఎం.ఈ టెక్నాలజీ సెంటర్ లో మాస్టర్ సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ప్రొడక్ట్ డిజైన్, మాస్టర్ సర్టిఫికెట్ ఇన్ టెక్నాలజీ , మాస్టర్ సర్టిఫికెట్ కోర్స్ ఇన్ మెకాట్రానిక్స్ కోర్స్ లలో శిక్షణ ఇస్తారన్నారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ప్రొడక్ట్ డిజైన్ ఇంజనీర్ మెకానికల్, ఆటోమోటివ్ అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఇంజనీర్ కోర్సులలో శిక్షణ ఇవ్వబడుతుందని వివరించారు. ఈ శిక్షణలు 6 నెలల పాటు జరుగుతాయని తెలిపారు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని ఉపాధి అవకాశాలు పొందాలని తెలియజేశారు. ఇతర వివరాలకు 8897776368, 9381069980 నంబర్లను సంప్రదిం చాలన్నారు.

చేనేత రంగానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహం అవసరం

- చేనేత యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీరభాస్కర్ వినతి

విశాలాంధ్ర - మదనపల్లె రూరల్ : వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువమంది ఆధారపడి జీవిస్తున్న చేనేతరంగానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహకం ఎంతో అవసరమని బిసి సంక్షేమ సంఘం చేనేత యువజన విభాగం ఏపీ అధ్యక్షులు ఓర్సు వీరభాస్కర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ పరిశ్రమకు అనుసంధానంగా మరికొన్ని చేతి వృత్తులు ఉన్నాయన్నారు.పడుగు (వార్పు),ప్యూర్ జరీ పేక (ఫిల్లింగ్ త్రెడ్)లు ఒకదానితో ఒకటి అనుసంధానించబడే విధానాన్ని చేనేతలను, అప్పటికే దారుణ పరిస్థితుల్లో ఉన్న వృత్తులను లాక్ డౌన్ మరింత ప్రమాదంలోకి నెట్టి వేసింద న్నారు. చేనేత,మరనేత రంగాలు ఇప్పుడు ఇదే ఇబ్బందుల్లో ఉన్నాయని,లాక్ డౌన్ ప్రభావం వల్ల బట్టల వ్యాపారం పూర్తిగా ఆగిపోయిందని,లాక్ డౌన్ తరువాత కూడా పాత వేగంతో ముందుకెళుతుందన్న భరోసా లేదన్నారు.దీని ప్రభావం నేత కార్మికులపై పెనుప్రభావం చూపుతోందన్నారు.ప్రస్తుతం నేత కార్మికులుగా పిలుస్తున్న వారిలో రెండు రకాలు ఉంటారు.ఒకరు చేతితో మగ్గంపై నేతనేసే వారు,చేనేత కార్మికులు.రెండోవారు,కరెంటు మెషీన్ల మీద నేతనేసేవారు.వీరినే మరనేత కార్మికులు అంటున్నారు.పెళ్లిళ్ల సీజన్లు,రెగ్యులర్‌గా వచ్చే ఆర్డర్లు అన్నీ ఆగిపోయాయని,ఒక అంచనా ప్రకారం ఒక్క మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే చేనేత కార్మికుల దగ్గర వంద కోట్ల రూపాయల విలువైన వస్త్రాలు ఉండిపోయాయి. ఇప్పటి వరకు నేత కార్మికులు తమ దగ్గర ముడిసరకు ఉన్నంత వరకూ పనిచేశారు.మిగతా వారిలా కాకుండా,పని ఆగిపోతే ఉత్పత్తి ఆగి పోతోంది. ఉత్పత్తి, కొనుగోలు లేకపోతే వీరికి రోజు గడవడమే ఇబ్బంది మారిపోయిం దన్నారు. రైతుల ఉత్పత్తులు కొన్నట్టే,చేనేత ఉత్పత్తులన్నింటినీ ప్రభుత్వమే కొనాలని, సొసైటీల నుంచి వచ్చేది కేవలం 15 శాతమేనని, మిగతా అంతా వ్యక్తులు చేసేదేనన్నారు.లాక్ డౌన్ సమయంలో రిలీఫ్ కోసం ఒక్కొక్కరికీ రూ.5 వేలు నుంచి రూ 10 వేల వరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఆర్థిక సహాయం చేయాలన్నారు.చేనేత కార్మికుల సమగ్ర సంక్షేమ పథకం, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పి.ఎమ్.జె.జె.బి.వై), ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పి.ఎం.ఎస్.బి.వై), కన్వర్జ్ మహాత్మా గాంధీ బంకర్ బీమా యోజన (ఎమ్.జి.బి.బి.వై)ల కింద చేనేత కార్మికుల సమగ్ర సంక్షేమ పథకం (హెచ్.డబ్ల్యు.సి.డబ్ల్యు.ఎస్) చేనేత కార్మికులకు జీవిత బీమాతో పాటు ప్రమాదవశాత్తు, వైకల్యం బీమా పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇక రాయలసీమలోని మదనపల్లె, ధర్మవరం పట్టణాలు చేనేత రంగానికి ఎంతో ప్రసిద్ధిగాంచాయన్నారు. ఇక్కడ వేలాదిమంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు.వీరి పరిస్థితి మరింత దయనీయంగా మారిందని,వీరికి విరివిగా రుణాలు మంజూరు చేసి భవిష్యత్తుకు భరోసానివ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.